

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news



విలేకరులు కావలెను

పెన్ సాక్షి...న్యూస్ ఛానెల్,మరియు టుడే పల్లెసాక్షి తెలుగు దిన పత్రికకు విలేకరులు కావలెను...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలువబడుతున్న జిల్లా (స్టాపర్లు) (బ్యూరోలు) నియోజకవర్గం,మరియు మండల కేంద్రంలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడును...

వి. లింగమూర్తి

ఎడిటర్ , కర్నూలు జిల్లా

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

సెల్...9000367833

సెల్...8074937223



PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 107 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | శనివారం 07-09-2024




## నేనూ రైతునే.. వారి పరిస్థితులు బాగా తెలుసు

మరో కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి వరద ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే

కేంద్రం తరఫున వరద బాధితులకు అండగా నిలుస్తామని హామీ

భారీ వరదలతో తీవ్ర ఆందోళనలో రైతులు..సంక్షోభ పరిస్థితుల్లో వారికి అండగా కేంద్రం

గత ప్రభుత్వం కేంద్రం నిధులను దారి మళ్లించింది

వరదల కారణంగా వరి, ఇతర పంటలు బాగా దెబ్బతిన్నాయి

కేంద్ర ప్రభుత్వం తరఫున వరద బాధితులకు అండగా నిలుస్తాం : కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్

**ఖమ్మం:** ఖమ్మం పరిసరాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పర్యటించారు. మరో కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి వరద ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం ఖమ్మంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేంద్రం తరపున వరద బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. 'భారీ వరదలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సంక్షోభ పరిస్థితుల్లో వారికి కేంద్రం అండగా నిలుస్తుంది. గత ప్రభుత్వం కేంద్రం నిధులను దారి మళ్లించింది. ఎస్‌డీఆర్ఎఫ్ నిధులను సరిగ్గా వినియోగించుకోలేదు. నేను కూడా రైతునే.. రైతుల పరిస్థితి బాగా తెలుసు. వరదల కారణంగా వరి, ఇతర పంటలు బాగా

..2వ పేజీలో

## యుద్ధప్రాతిపదికన బుడమేరు మూడోగండి.. పూడ్చివేత పనులు!

బుడమేరు మూడో గండి పూడ్చివేత పనులు పర్యవేక్షిస్తున్న మంత్రి నిమ్మల



గురువారం రాత్రికి రెండు గండ్లను పూడ్చివేసిన జలవనరులశాఖ...

మూడో గండి పూడ్చివేత పనులు ముమ్మరంగా కొనసాగిస్తోంది

బుడమేరు గండ్లు పూడ్చివేత పనులపై సీఎం చంద్రబాబు నిరంతరం సమీక్ష

శనివారం ఉదయానికి మూడో గండి పూడ్చివేత పనులు పూర్తి చేస్తాం : మంత్రి

**విజయవాడ:** బుడమేరు గండ్లు పూడ్చివేత పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దగ్గరుండి బుడమేరు మూడో గండి పూడ్చివేత పనులు పర్యవేక్షిస్తున్నారు. గత నాలుగు రోజులుగా ఇదే గండి ద్వారా 30 నుంచి 40వేల క్యూసెక్కుల వరదనీరు విజయవాడలోని రాయనపాడు, అజిత్‌సింగ్‌నగర్ తదితర ప్రాంతాలను ముంచెత్తింది. గురువారం రాత్రికి రెండు గండ్లను పూడ్చివేసిన జలవనరులశాఖ.. మూడో గండి పూడ్చివేత పనులు ముమ్మరంగా కొనసాగిస్తోంది. బుడమేరు గండ్లు పూడ్చివేత పనులపై సీఎం చంద్రబాబు నిరంతరం సమీక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు మంత్రి రామానాయుడు, అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకుంటున్నారు. శుక్రవారం ఉదయం ఏరియల్ సర్వే ద్వారా ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. వాతావరణం అనుకూలిస్తే శనివారం ఉదయానికి మూడో గండి పూడ్చివేత పనులు పూర్తి చేస్తామని రామానాయుడు తెలిపారు.

## ఎన్నికల వేళ.. కాంగ్రెస్‌లో చేరిన వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా

..2లో




వరద బాధితులకు రూ.100 కోట్ల విరాళం ప్రకటించిన

## ప్రభుత్వ ఉద్యోగులు

- రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది
- ప్రభుత్వం తగు సహాయక చర్యలను సైతం వేగవంతం చేసింది
- రాష్ట్రంలోని అన్ని విభాగాల ప్రభుత్వ ఉద్యోగుల సైతం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు
- విపత్తు భారీగానే నష్టాన్ని కలిగించింది.. ఈ ఘటన తమను తీవ్రంగా కలిచివేసింది
- అతిపెద్ద విపత్తుగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ భావించింది

2లో

తెలంగాణలో వరద బాధితులకు ప్రభుత్వ ఉద్యోగులు విరాళం ప్రకటించారు. ఉద్యోగుల తరపున సుమారు రూ.100కోట్ల విరాళాన్ని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం తగు సహాయక చర్యలను సైతం వేగవంతం చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని విభాగాల ప్రభుత్వ ఉద్యోగుల సైతం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని గుర్తు చేశారు. అయినప్పటికీ విపత్తు భారీగానే నష్టాన్ని కలిగించిందన్నారు. ఈ ఘటన తమను తీవ్రంగా కలిచివేసిందన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దీనిని అతిపెద్ద విపత్తుగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ భావించిందన్నారు. ఇలాంటి సమయంలో తమ వంతుగా ప్రభుత్వానికి ఆర్థిక పరంగా చేయూతగా రాష్ట్రంలోని ఉద్యోగుల

## విజయవాడ పారిశుద్ధ్య పనుల్లో... వేగం పెంచండి..!!

### సీఎం చంద్రబాబు ఆదేశం

- వరద ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను సీఎంకు వివరించిన అధికారులు
- ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్ల శుభ్రతను మరింత వేగవంతం చేయాలి
- ఎలక్ట్రానిక్ వస్తువులను రిపేర్ చేయించేందుకు నిపుణులను పిలిపించాలి
- ఆర్మీ సహకారంతో గండ్ల పూడ్చివేత...
- యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి.. ఇప్పటికే రెండు గండ్లను పూడ్చివేత
- క్లిష్టంగా ఉన్న మూడో గండికి ఆర్మీ సహకారంతో కొనసాగుతున్న పూడ్చివేత పనులు
- పరికరాలతో రంగంలోకి దిగింది..శరవేగంగా ఇక్కడ పనులు కొనసాగుతున్నాయి
- వరద బాధితులకు నేటి నుంచి నిత్యావసర కిట్లు పంపిణీ...
- మొదటి రోజు 50 వేల కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి
- ఈపోస్ మిషన్ ద్వారా వీటిని పంపిణీ చేయనున్నారు
- రేషన్ కార్డు లేని వారికి.. ఆధార్, బయోమెట్రిక్‌ల ద్వారా అందజేత
- మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

2లో



వరద సహాయక చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు.. మంత్రులు, అధికారులతో ఆరో రోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

**విజయవాడ:** నగరంలో వరద సహాయక చర్యలపై మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులు సీఎంకు వివరించారు. ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్ల శుభ్రతను మరింత వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. వరదలకు ఇళ్లల్లో చెడిపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను రిపేర్ చేయించేందుకు నిపుణులను పిలిపించాలన్నారు. బుడమేరుకు పడిన గండ్ల పూడ్చివేత పనులను సీఎంకు అధికారులు వివరించారు.

**ఆర్మీ సహకారంతో గండ్ల పూడ్చివేత...** మరోవైపు బుడమేరు గండ్ల పూడ్చివేతలో భారత ఆర్మీకి చెందిన టాస్క్‌ఫోర్స్ విభాగం పనిచేస్తోంది. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి.. ఇప్పటికే రెండు



## వినాయక వ్రత కల్పం, పూజా విధానం

గడ్డిపరక సమర్పించినా మహద్భాగ్యంగా స్వీకరిస్తాడు. ఉండ్రాళ్లకే ఉబ్బితబ్బిబ్బయిపోతాడు. బొజ్జగణపతి భక్త సులభుడు. శ్రద్ధగా తన వ్రతాన్ని నిర్వహించేవారిని.. సకల విఘ్నాల నుంచీ కాపాడతాడు, సర్వశుభాల్నీ ప్రసాదిస్తాడు. ఇదే, స్వామి వ్రతకల్పం..

..2వ పేజీలో



## మరిన్ని చిక్కుల్లో సెబీ బాస్..

### త్వరలోనే పార్లమెంటరీ ప్యానల్ సమన్లు..?

సెబీ చీఫ్ మాధవి చుట్టూ వివాదం ముదురుతోంది. త్వరలోనే పార్లమెంటరీ ప్యానల్ ఆమెకు సమన్లు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

..2వ పేజీలో

పల్లె సాక్షి



# మరిన్ని చిక్కుల్లో సెబీ బాస్..

## త్వరలోనే పార్లమెంటరీ ప్యానల్ సమన్లు..?

**సెబీ చీఫ్ మాధవి చుట్టూ వివాదం ముదురుతోంది. త్వరలోనే పార్లమెంటరీ ప్యానల్ ఆమెకు సమన్లు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.**

మార్కెట్ నియంత్రణాధికార సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ మరిన్ని చిక్కుల్లో పడ్డారు. ఆమె ఆధ్వర్యంలో మార్కెట్స్ రెగ్యులేటర్ కార్యాలయంలో పని సంస్కృతిపై సెబీ అధికారులు ఫిర్యాదు చేసిన విషయం తీవ్ర వివాదాస్పదంగా మారింది. దీంతో రెగ్యులేటరీ సంస్థ పనితీరుపై సమీక్షకు పార్లమెంటరీ కమిటీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈమేరకు సీనియర్ కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ నేతృత్వంలోని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఆమెకు సమన్లు జారీ చేసే అవకాశం ఉందని ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. సెబీ బాస్ చుట్టూ ఇప్పటికే అనేక వివాదాలు చుట్టుకున్న విషయం తెలిసిందే. మొన్నటికివరకు అదానీ గ్రూప్‌నకు సంబంధించిన వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె.. తాజాగా ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి వేతనం అందుకున్న అంశంపై మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటీవలే సెబీలో



పనితీరుపై అక్కడి ఉద్యోగులు రాసిన లేఖ ఒకటి వెలుగులోకి వచ్చింది. అందులో.. మాధవి సెబీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంస్థ పని విధానం పూర్తిగా మారిపోయిందని వారు ఆరోపించారు. భారీ లక్ష్యాలు నిర్దేశించడం, వాటిని అందుకోలేకపోతే నలుగురి ముందూ అవమానించడం ఆనవాయితీగా మారిపోయిందని లేఖలో పేర్కొన్నారు. దీనిపై సెబీ స్పందిస్తూ.. అది 'బయటి వ్యక్తుల పనే'నంటూ వివరణ ఇవ్వడంతో ఈ వివాదం మరింత రాజుకుంది. దీంతో సెబీ ప్రధాన కార్యాలయం వద్ద సంస్థ ఉద్యోగులు గురువారం నిరసన చేపట్టారు. మాధవి పురి బచ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఖాతాలు, ప్రభుత్వ సంస్థల పనితీరుపై నిఘా ఉంచడం పబ్లిక్ అకౌంట్ కమిటీ బాధ్యత. సెప్టెంబర్ 10న పీఏసీ తదుపరి సమావేశం జరగనుంది. అదే రోజున సెబీ ఛైర్‌పర్సన్‌ను పిలిచే అవకాశం ఉంది. ఈ విషయంతోపాటు జల్ శక్తి మంత్రిత్వ శాఖ కాగ్ రిపోర్ట్‌పై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది.

## ఎన్నికల వేళ.. కాంగ్రెస్‌లో చేరిన వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా

**కుస్తీయోధులు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా కాంగ్రెస్‌లో చేరారు.**

**ఢిల్లీ:** హరియాణా ఎన్నికల వేళ.. కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీలో పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేతల సమక్షంలో వీరిద్దరూ హస్తం కండువా వేసుకున్నారు.



దీనికి ముందు ఈ రెజ్లర్లు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. మరోవైపు, పార్టీలో చేరడానికంటే ముందే.. భారత రైల్వేలో తమ ఉద్యోగాలకు వినేశ్, పునియా రాజీనామా చేశారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై చర్చ జరిపిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే రెండు రోజుల క్రితం వినేశ్ ఫొగాట్, బజ్‌రంగ్ పునియా.. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఆ ఫొటోను కాంగ్రెస్ పార్టీ తమ 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసింది. దాంతో వారు కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమంటూ వచ్చిన వార్తలు.. తాజాగా నిజమయ్యాయి. ఇదిలాఉంటే.. నేడో, రేపో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసే అవకాశాలున్నాయి. అందులో వీరికి టికెట్లు దక్కే సంకేతాలు కన్పిస్తున్నాయి. అధిక బరువు కారణంగా అనర్హత వేటు పడటంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరింది. దాంతో ఆమె భవిష్యత్తు ప్రయాణంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల ఆమె ఒలింపిక్స్ ముగించుకొని స్వదేశానికి చేరుకున్న సమయంలో.. ఎయిర్‌పోర్టు వద్ద కాంగ్రెస్ ఎంపీ దీపిందర్ హుడా ఆమెకు స్వాగతం పలికారు. అంతకుముందు కూడా వినేశ్‌ను రాజ్యసభకు పంపాలంటూ కొంతమంది కాంగ్రెస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై పలువురు మహిళా రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో జరిగిన ఆందోళనల్లో వినేశ్, పునియా కీలకంగా వ్యవహరించారు. గత హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు ముందు వినేశ్ సోదరి బబితా 2019లో భాజపాలో చేరిన సంగతి తెలిసిందే. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో దాద్రి స్థానం నుంచి పోటీ చేసిన ఆమె.. ఓటమి పాలయ్యారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆమెకు కమలం పార్టీ టికెట్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు అదే స్థానం నుంచి వినేశ్‌ను దించాలని కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే ఈసారి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారనుంది. ఈ రాష్ట్రంలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెల్లడికానున్నాయి.

## విజయవాడ పారిశుద్ధ్య పనుల్లో వేగం పెంచండి..!

**(మొదటిపేజీ తరువాయి)** గండ్లను పూడ్చివేశారు. క్లిష్టంగా ఉన్న మూడో గండికి ఆర్మీ సహకారంతో పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి కవులూరు వద్ద బుడమేరు వద్దకు మద్రాస్ ఆర్మీ చేరుకుంది. పరికరాలతో రంగంలోకి దిగింది. శరవేగంగా ఇక్కడ పనులు కొనసాగుతున్నాయి.

**వరద బాధితులకు నేటి నుంచి నిత్యావసర కిట్లు పంపిణీ...** వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు నిత్యావసర కిట్లను నేటి నుంచి పంపిణీ చేయనున్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వీటిని పంపిణీ చేస్తారు. మొదటి రోజు 50 వేల కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఒక్కో కిట్‌లో 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పంచదార, 2 కిలోల ఉల్లి, 2 కిలోల బంగాళదుంపలు, లీటర్ నూనె ఉంటాయి. మొత్తం 2 లక్షల కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈపోస్ మిషన్ ద్వారా వీటిని పంపిణీ చేయనున్నారు. రేషన్ కార్డు లేని వారికి.. ఆధార్, బయోమెట్రిక్‌ల ద్వారా అందించనున్నారు.

## వరద బాధితులకు రూ.100 కోట్ల విరాళం ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగులు

**(మొదటిపేజీ తరువాయి)** తరుపున ఒక రోజు వేతనం సుమారు రూ.100 కోట్లను ప్రభుత్వానికి ఇచ్చేందుకు స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకున్నామన్నారు.

## నేనూ రైతునే.. వారి పరిస్థితులు బాగా తెలుసు

**(మొదటిపేజీ తరువాయి)** దెబ్బతిన్నాయి. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదు. పశువులు, ఇతర మూగ జీవాలు ప్రాణాలు కోల్పోయాయి. కేంద్ర ప్రభుత్వం తరఫున వరద బాధితులకు అండగా నిలుస్తాం" అని శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు.

## తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్‌గౌడ్



హైదరాబాద్: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. పీసీసీ అధ్యక్ష పదవి కోసం.. ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాస్కీగౌడ్, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతోపాటు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పోటీ పడినప్పటికీ అధిష్ఠానం ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ వైపే మొగ్గు చూపింది. పీసీసీ అధ్యక్షుడిగా జులై 7వ తేదీతో రేవంత్‌రెడ్డి పదవీకాలం పూర్తయింది. అప్పటి నుంచి కొత్త అధ్యక్షుడి ఎంపికపై కసరత్తు జరుగుతుండగా.. శుక్రవారం అధికారిక ప్రకటన వెలువడింది.

## బేర్‌మన్న మార్కెట్లు: సెన్సెక్స్ 1000 పాయింట్లు ఢమాల్..

### రూ.5లక్షల కోట్ల సంపద ఆవిరి

**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 1,017 పాయింట్లు, నిఫ్టీ 292 పాయింట్లు చొప్పున నష్టపోయాయి.**

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో సూచీలు ఆద్యంతం ఒత్తిడికి గురయ్యాయి. మరికొన్ని గంటల్లో వెలువడబోయే అమెరికా ఉద్యోగ డేటాపై దృష్టిసారించిన మదుపర్లు ఆచితూచి వ్యవహరించారు. ఇది




మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఫలితంగా వరుసగా మూడోరోజు సూచీలు నష్టపోయాయి. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 1000 పాయింట్లకు పైగా కుంగిపోగా.. నిఫ్టీ 24,900 మార్క్‌ను కోల్పోయింది. ఫలితంగా దాదాపు రూ.5లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్ ఉదయం 82,171 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 80,981.93 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1,017 పాయింట్ల నష్టంతో 81,183 వద్ద ముగిసింది. నిఫ్టీ 292 పాయింట్ల నష్టంతో 24,852 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎస్‌బీఐ, బీపీసీఎల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ, హెచ్‌సీఎల్‌టెక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటీసీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, గ్రాసిమ్, కోల్ ఇండియా షేర్లు నష్టాల్లో నిలిచాయి. ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, దివీస్ ల్యాబ్స్, ఎల్‌అండ్‌టీ, హీరో మోటార్‌కార్ప్, హెచ్‌యూఎల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.13 డాలర్ల వద్ద ముగిసింది. బంగారం ఔన్సు 2548.50 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## వినాయక వ్రత కల్పం, పూజా విధానం



**గడ్డిపరక సమర్పించినా మహద్భాగ్యంగా స్వీకరిస్తాడు. ఉండ్రాళ్లకే ఉబ్బితబ్బిబ్బయిపోతాడు. బొజ్జగణపతి భక్త సులభుడు. శ్రద్ధగా తన వ్రతాన్ని నిర్వహించేవారిని.. సకల విఘ్నాల నుంచీ కాపాడతాడు, సర్వశుభాల్నీ ప్రసాదిస్తాడు. ఇదే, స్వామి వ్రతకల్పం..**

గడ్డిపరక సమర్పించినా మహద్భాగ్యంగా స్వీకరిస్తాడు. ఉండ్రాళ్లకే ఉబ్బితబ్బిబ్బయిపోతాడు. బొజ్జగణపతి భక్త సులభుడు. శ్రద్ధగా తన వ్రతాన్ని నిర్వహించేవారిని.. సకల విఘ్నాల నుంచీ కాపాడతాడు, సర్వశుభాల్నీ ప్రసాదిస్తాడు. ఇదే, స్వామి వ్రతకల్పం...

**పూజాసామగ్రి...** పసుపు, కుంకుమ, అక్షతలకి బియ్యం, జేగంట, 2 ఆచమన పాత్రలు, 2 ఉద్ధరిణలు, అగరుబత్తీలు, హారతి కర్పూరం బిళ్ళలు, 2 కొబ్బరికాయలు (వాటిని కొట్టేందుకూ, ఆ నీళ్లు పట్టేందుకూ ఏర్పాట్లు చేసుకోవాలి), అరటిపళ్ళు, తమలపాకులు, వక్కలు, లోతు ఉండి వెడల్పుగా ఉన్న పళ్ళాలు (నైవేద్యానికీ, పత్రికీ) 2, దీపారాధన వస్తువులు, యథోచితంగా పత్రి (మొత్తం నీటితో కడిగి ఏ జాతికి ఆ జాతిని విడివిడిగా పెట్టుకోవాలి), చేయితుడుచుకోవడానికి ఒక వస్త్రం. పత్తి (దూది)ని సన్నని దారంగా చేసి మధ్యమధ్యలో పసుపు కుంకుమలను అద్దిన యజ్ఞోపవీతాలు 2 చేసుకోవాలి. రూపాయిబిళ్ళలంతటి పరిమాణంలో దూదిని తీసుకుని తడిపి, నీటిని ఒత్తి కుంకుమని అద్దిన రక్తవస్త్రాలు 2, అగరుబత్తి పుల్లలకు దూదిని చుట్టి నేతిలో/నూనెలో ముంచి పొడిగా ఉండేలా ఒత్తిన 'కైవత్తులు' 2 తయారుచేయాలి. 5 తమలపాకుల్లో రెండు వక్కలూ, 2 అరటిపళ్ళూ చొప్పున పెట్టి దారంతో చుట్టిన తాంబూలాలు 6 సిద్ధం చేసుకోవాలి. ఒక పాత్రలో పంచామృతం (చిన్న చెంచా తేనె, అంతే పెరుగు (ఆవు పెరుగు శ్రేష్ఠం), అంతే పాలు, అంతే పంచదార, అంతే నెయ్యి కలిపి) సిద్ధం చేసుకోవాలి. వినాయకుడికి ఉండ్రాళ్లన్నా, తెల్ల నువ్వులు కలిపిచేసిన మోదకాలన్నా చాలాఇష్టం. ఇవికాక, అప్పాలు, లడ్డూలు, పరమాన్నం, కుడుములు, అటుకులు కూడా ఇష్టమే. యథాశక్తి ఎవరికి కలిగింది వాళ్లు పెట్టొచ్చు.

**ఇలా సిద్ధం కావాలి:** వినాయక చవితినాడు వేకువజామునే లేచి, కాలకృత్యాలు తీర్చుకుని ఇంట్లో అందరూ తలంటుస్నానం చేయాలి. ఇంటిని శుభ్రం చేసుకోవాలి. మామిడాకుల తోరణాలు కట్టుకోవాలి. దేవుడి గది ఉంటే దాన్ని లేదా ఈశాన్యమూల స్థలాన్ని శుద్ధిచేసి అలకాలి. బియ్యపు పిండి లేదా రంగులతో ముగ్గులు పెట్టాలి. దేవుణ్ణి ఉంచడానికి ఒక పీట వేయాలి. ఆ పీటకు పసుపు రాసి, కుంకుమ బొట్టు పెట్టి, ముగ్గు వేయాలి. దానిపై గణపతి విగ్రహాన్ని ఉంచాలి. పూజచేసేవాళ్లు బొట్టు పెట్టుకోవాలి. కూర్చునేందుకు మరోపీట తీసుకోవాలి. దానిపై నూతనవస్త్రం (పంచె లేదా తువ్వాలు) పరిచి, అక్షతలు వేయాలి. మూడు ఆకులు (తమలపాకు కొనలు వేళ్లను తాకాలి), రెండు వక్కలు, రెండు పళ్లు, దక్షిణ పట్టుకోవాలి.

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం** ? ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ? అయం ముహూర్తః సుముహూర్తోస్తు... తదేవలగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతేతేంఘ్రియుగం స్మరామి యశ్శివోనామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా తయో స్సంస్మరణాత్పుంసాం సర్వతో జయమంగళమ్ అని చదువుతూ పీటమీద తూర్పుముఖంగా కూర్చోవాలి. ముందుగా పసుపుతో గణపతిని తయారుచేసి, కుంకుమబొట్టు పెట్టాలి.

**ప్రార్థన:** సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః వక్రతుండ శ్శూర్పకర్ణో, హేరంబః స్కంద పూర్వజః అని చదివి పసుపు గణపతి దగ్గర తాంబూలాలు పెట్టాలి. బొటనవేలు, ఉంగరం వేలు, మధ్యవేళ్లతో అక్షతలు తీసుకుని పసుపు గణపతిమీద వేసి నమస్కారం చేయాలి. సుముహూర్త కాలే సూర్యాదీనాం నవానాం గ్రహాణాం అనుకూల్య ఫలసిద్ధిరస్తు... అని నమస్కారం చేయాలి.

**ఆచమనం:** ఆచమ్యా ఓం కేశవాయస్వాహా (స్త్రీలైతే కేశవాయనమః అనాలి), ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా – అని చదువుతూ ఉద్ధరిణతో కుడిఅరచేతిలోకి మినపగింజ మునిగేంత నీటిని తీసుకుని, చప్పుడు కాకుండా కిందిపెదవితో స్వీకరించాలి. ఉద్ధరిణతో మరోసారి నీళ్లు తీసుకుని కుడిచేతిని కడుక్కుని చేయి తుడుచుకోవాలి. తరవాత కింది మిగతానామాలూ చదవాలి. ఓం గోవిందాయ నమః, ఓం విష్ణవే నమః, ఓం మధుసూదనాయ నమః, ఓం త్రివిక్రమాయ నమః, ఓం వామనాయ నమః, ఓం శ్రీధరాయ నమః, ఓం హృషీకేశాయ నమః, ఓం పద్మనాభాయ నమః, ఓం దామోదరాయ నమః, ఓం సంకర్షణాయ నమః, ఓం వాసుదేవాయ నమః, ఓం ప్రద్యుమ్నాయ నమః, ఓం అనిరుద్ధాయ నమః, ఓం పురుషోత్తమాయ నమః, ఓం అథోక్షజాయ నమః, ఓం నారసింహాయ నమః, ఓం అచ్యుతాయ నమః, ఓం జనార్దనాయ నమః, ఓం ఉపేంద్రాయ నమః, ఓం హరయే నమః, ఓం శ్రీకృష్ణాయ నమః

**దీపారాధన:** దీపం వెలిగించి, పూలూ అక్షతలూ వేసి నమస్కారం చేయాలి. (ఈ కింది మంత్రాలు చదువుతూ పూలూ అక్షతలూ పసుపు గణపతిమీద వేయాలి.) ఓం లక్ష్మీనారాయణాభ్యాం నమః... ఓం ఉమామహేశ్వరాభ్యాం నమః... ఓం వాణీహిరణ్యగర్భాభ్యాం నమః... ఓం శచీపురంధరాభ్యాం నమః... ఓం అరుంధతీవశిష్ఠాభ్యాం నమః... ఓం సీతారామాభ్యాం నమః... సర్వేభ్యో మహాజనేభ్యో బ్రాహ్మణేభ్యో నమోనమః

**భూతోచ్చాటన:** ఉత్తిష్ఠంతు భూతపిశాచాః ఏతే భూమిభారకాః
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే
అని చదివి... అక్షతలు వాసన చూసి, భార్య ఎడమచేతి పక్కనుంచి వెనక్కు వేయాలి. మిగతావాళ్లు కుడిచేతి పక్కనుంచి వెనక్కు వేయాలి. తరవాత ప్రాణాయామం చేయాలి.

**సంకల్పం:** ఓం మమోపాత్త సమస్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభాభ్యాం, శుభేశోభనే అభ్యుదయ ముహూర్తే శ్రీమహావిష్ణోరాజ్ఞయ ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోర్దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య (హైదరాబాద్ ప్రాంతీయులు వాయవ్య ప్రదేశే అని, తిరుపతి వాళ్లు ఆగ్నేయప్రదేశే అని, ఇతర ప్రాంతాల వాళ్లు ఈశాన్య ప్రదేశే అని చదువుకోవాలి) ప్రదేశే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరే, దక్షిణాయనే, వర్షరుతౌ భాద్రపదమాసే శుక్లపక్షే చతుర్థ్యాం తిథౌ స్థిరవాసరే... శుభనక్షత్రే శుభయోగే శుభకరణ ఏవం గుణవిశేషణ విశిష్టాయాం, శుభతిథౌ, శ్రీమాన్ శ్రీమతః ...... గోత్రస్య...... నామధేయస్య (పూజ చేసేవారు గోత్రం, పేరు చెప్పుకోవాలి. పూజకు కూర్చున్న చిన్నారుల పేర్లు కూడా చెప్పాలి) ధర్మపత్నీ సమేతస్య అస్మాకం సహ కుటుంబానాం క్షేమ స్థైర్య ధైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం, మనోవాంఛా ఫల సిద్ధ్యర్థం, సమస్త దురితోపశాంత్యర్థం, సమస్త మంగళావాప్త్యర్థం, వర్షేవర్షేప్రయుక్త శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవతా ముద్దిశ్య, వర్షేవర్షేప్రయుక్త శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానా వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే (అంటూ అక్షతలూ నీళ్లూ వదలాలి). ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీమహాగణాధిపతి పూజాం కరిష్యే తదంగ కలశారాధనం కరిష్యే అని అక్షతలూ నీళ్లూ వదలాలి. (కలశానికి గంధం, కుంకుమలతో బొట్టుపెట్టాలి. కలశంలో గంధం, పువ్వులు, అక్షతలు వేయాలి) కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్ర సమాశ్రితః మూలో తత్రస్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాః స్మృతాః కుక్షౌతుసాగరాః సర్వే సప్తద్వీపా వసుంధరా రుగ్వేదోథయజుర్వేదః సామవేదోహ్యథర్వణః అంగైశ్చసహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః కలశంలోని నీటిని తమలపాకుతో కలుపుతూ... గంగేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు ?? కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య దేవమాత్మానంచ సంప్రోక్ష్య తమలపాకుతో కలశంలోని నీటిని పూజాద్రవ్యాల మీదా, దేవుడిమీదా, తమమీదా కొద్దిగా చిలకరించుకోవాలి. ఓం శ్రీమహాగణాధిపతయే నమోనమః ప్రాణప్రతిష్ఠాపన ముహూర్తః సుముహూర్తోస్తు... అని అక్షతలు వేయాలి. స్థిరోభవ వరదోభవ సుముఖోభవ సుప్రసన్నోభవ స్థిరాసనం కురు అని అక్షతలు వేసి నమస్కారం చేయాలి. పువ్వులు రెండు చేతుల్లోకీ తీసుకుని... గణానాంత్వా గణపతిగ్ం హవామహే, కవిం కవీనా ముపమశ్రవస్తమమ్ జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వన్నూతిభిస్సీద సాదనమ్?? ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి ధ్యానం సమర్పయామి. ఆవాహయామి ఆసనం సమర్పయామి నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి

పాదయోః పాద్యం సమర్పయామి... హస్తయోః అర్ఘ్యం సమర్పయామి ముఖే

శుద్ధాచమనీయం సమర్పయామి ఉపచారికస్నానం... కొబ్బరికాయ కొట్టి ఆ నీళ్లు కొద్దిగా గణపతిమీద చల్లాలి. శ్రీ మహాగణాధిపతయే నమః స్నానం సమర్పయామి స్నానానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రం సమర్పయామి శ్రీ మహాగణాధిపతయే నమః యజ్ఞోపవీతం సమర్పయామి, శ్రీ మహాగణాధిపతయే నమః శ్రీగంధాన్ ధారయామి, శ్రీ మహాగణాధిపతయే నమః పుష్పైః పూజయామి, శ్రీ మహాగణాధిపతయే నమః నానావిధ పరిమళ పత్రపుష్పాక్షతాన్ సమర్పయామి శ్రీ మహాగణాధిపతయే నమః ధూపమాఘ్రాపయామి... (అగరుధూపం చూపించాలి), శ్రీ మహాగణాధిపతయే నమః దీపం దర్శయామి (దీపం చూపించాలి) ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి. నైవేద్యం: ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్... సత్యం త్వర్తేన పరిషించామి... అని నైవేద్యం చుట్టూ నీళు తిప్పాలి. అమృతమస్తు... పసుపు గణపతి దగ్గర నీళ్లు వదలాలి. అమృతోపస్తరణమసి... అని నైవేద్యంపైన నీళ్లు చల్లి...

వరద బాధితులకు ఏపీలో రేషన్‌కార్డు లేకున్నా వారందరికీ

# ఫ్రీగా నిత్యావసరాల పంపిణీ

**అమరావతి :** వరద బాధితులకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలను పంపిణీ చేయనుంది. సుమారు 2 లక్షల మంది లబ్ధిదారులకు నిత్యాసవరాలను అందించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. మొదటగా 179వ వార్డు, 3 గ్రామ సచివాలయ పరిధిలో నిత్యావసర సరుకులను పంపిణీ చేయనున్నారు. ముంపు బాధితులందరికీ నిత్యావసర సరుకులు అందించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. వరద బాధితులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో.. అధికారులు అహర్నిశలు పనిచేస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు విజయవాడలోని వరద బాధితులకు 25 కిలోల బియ్యంతో పాటు కిలో కందిపప్పు, లీటర్ వంట నూనె, కిలో పంచదార, 2 కిలోల ఉల్లిగడ్డలు, 2 కిలోల ఆలుగడ్డలను 2 బ్యాగులుగా చేసి పంపిణీ చేస్తామని చెప్పారు. ముందుగా ఎక్కువ ముంపునకు గురైన ప్రాంతాల్లో పంపిణీ మొదలుపెట్టి.. మిగతా ప్రభావిత ప్రాంతాల్లో పంచనున్నట్టు మంత్రి నాదెండ్ల. దాదాపుగా ఒక్క రోజులోనే నిత్యావసర సరుకుల పంపిణీని పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. నిత్యావసరాల కోసం రేషన్ కార్డులు అవసరం లేదనీ.. వరద బాధితులుగా గుర్తించి అందిస్తున్నట్లు చెప్పారు. ఆధార్ కార్డు నమోదు ద్వారా పంపిణీ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

## మంత్రి సవితమ్మతో వైసిపి సర్పంచులు భేటీ

**పెనుకొండ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం కు చెందిన వైసిపి సర్పంచులు పెనుకొండ లో క్యాంపు కార్యాలయం నం దు మంత్రి



సవితమ్మ తో బేటీ అయ్యారు. పంచా యతీ సంబంధించిన నిధు లు మంజూరు చేయాల ని, మంత్రిని కలిసి విన్నపించు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని సర్పంచుల నిధులను పక్కదారి పట్టించిందని పంచాయతీ లకు రావాల్సిన నిధులు నేరుగా పంచాయతీ లకే ఇస్తామని గత ప్రభుత్వం మాదిరిగా నిధులు పక్కదారి మళ్ళించమని ,పంచాయతీ ల అభివృద్ధి ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేసిన మంత్రి సవితమ్మ తెలిపారు.

## పీస్ కమిటీ సమావేశం నిర్వహించిన ఎస్సై

**అమడగూరు :** అమడుగు రు స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం నాడు ఎస్సై వెంకటనారాయణ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు వినాయక చవితి పండుగ



సంద ర్భంగా ఆయా పంచాయతీ ప్రజలను పిలిపించి వినాయక విగ్రహాల నిమగ్నాల సమయంలో మండల లోనే వివిధ గ్రామాలలో అల్లర్లు సృష్టించు కున్న కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి గ్రామ పెద్దలు చెప్పిన విధంగా సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రతి గ్రామంలోనూ విగ్రహాల నిమగ్నకు అనుమతిస్తున్నామని వీటిలో భాగంగా డీజే లు సౌండ్ సిస్టం లాంటివి వాడరాదని చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకట్ నారాయణ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి ఆర్ ఐ ఈశ్వరయ్యఎక్స్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి పోలీస్ సిబ్బందిమండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## సభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పుట్టపర్తి :** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయడానికి సమీక్ష సమావేశం శుక్రవారం పుట్టపర్తిలో నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు జిల్లా నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ నాయకులు చురుగ్గా పాల్గొని నియోజకవర్గ వ్యాప్తంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు, రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ హరికృష్ణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రాజారెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ బాలగంగాధర్ , జిల్లా కోశాధికారి సురేంద్ర బాబు, పట్టణ అధ్యక్షులు సోకే రామాంజనేయులు, పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడలోపల్లె కృష్ణ కిషోర్ జన్మదిన వేడుకలు

## ఘనంగా జరుపుకున్న తెలుగు తమ్ముళ్ళు

**నల్లమాడ :** శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండల కేంద్రం లోని మండల కన్వీనర్ మైలే శివ శంకర్ నివాసంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె



రఘునాథ్ రెడ్డి తనయుడు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భర్త, పల్లె విద్యాసంస్థల అధినేత యువకిశోరం, కాబోవు ఎమ్మెల్యే పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలను టీడీపీ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివ శంకర్ ,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, దుద్దుకుంట గన్ రెడ్డి, సలాం ఖాన్, మహమ్మద్ రఫీ, మైలే రామచంద్ర , వి మహేందర్ నాయక్ ,ఎం రవికుమార్, జి శివారెడ్డి, ఎం నరసింహులు, అబ్బాస్ ఖా న్, మహేష్, డీలర్ ఎం శంకర్, ఎం అశోక్ కుమార్, మెకానిక్ చిన్నారెడ్డి, టోపీ సాహెబ్, డ్రైవర్ అంజిబాబు గందోడు శ్రీరాములు జె నరసింహులు, తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వికసిత్ ఆంధ్రా-2047 కార్యక్రమానికి సంబంధించిన...

# ప్రణాళికలు సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి** వికసిత్ ఆంధ్రా-2047 కార్యక్రమానికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలిజిల్లా కలెక్టర్ టీఎస్







చేతన్ ఆదేశిం చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మీకోసం సమావేశ మందిరంలోవికసిత్ ఆంధ్రా-2047 జిల్లా యాక్షన్ ప్లాన్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ రానున్న ఏడాదికి 15 శాతం వృద్ధి సాధించే దిశగా జిల్లా ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జిల్లా కు చెందిన సమర్ధవంతమైన ప్రణాళికతో అధికారులు పని చేయాలన్నారు. అన్ని ప్రాథమిక రంగాల్లో అభివృద్ధికి 100 రోజులు, సంవత్సర ప్రణాళికలను తయారు చేయాలని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన, పారిశ్రామిక రంగానికి సంబంధించిన, సేవా రంగాలలో విశిష్టత సాధించిన విజయ గాథలు, కేస్ స్టడీస్ డిపార్ట్మెంట్ వారిగా నివేదికల సిద్ధం చేసి డాక్యుమెంట్ తయారు చేయాలని సంబంధిత హెచ్ ఓ డిలను ఆదేశించారు. హార్టికల్చర్ యాక్షన్ ప్లాన్ ఆధారంగా స్వర్ణాంధ్ర-2047 యాక్షన్ ప్లాన్ను సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. యాక్షన్ ప్లాన్లో FPOలను జోడించాలని తెలిపారు వచ్చే బుధవారం ప్రతి డిపార్ట్మెంట్ వారీగా కనీసం రెండు సక్సెస్ స్టోరీ కేస్ స్టడీస్ను సమర్పించాలని ఆదేశించారు. పశుసంవర్ధక స్వర్ణాంధ్ర-2047 కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడానికి ఉద్యానవన కార్యాచరణ ప్రణాళిక ఆధారంగా.యాక్షన్ ప్లాన్లో జంతు రకాల వివరాలు చూపబడ్డాయి మండలాల వారీగా మరియు క్లస్టర్ల వారీగా. గొర్రెల షెడ్ల మంజూరు కోసం వినతి పత్రం నివేదికల సిద్ధం చేసుకోవాలని మేక మాంసం మరియు పాల ఉత్పత్తి రెండూ నివేదికలు యాక్షన్ప్లాన్లో పొందుపరచాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 41, యు పి హెచ్ సి 18, మొత్తం 59 ఉన్నాయని ఓపి శాతం పెరిగే విధంగా వైద్య సిబ్బంది ఉండాలని అందుకు డిఎంహెచ్ఓ , డి సి హెచ్ ఓ ఆధ్వర్యంలో ప్రణాళికలు చేపట్టాలని తెలిపారు, మెగా పార్కులు క్లస్టర్ వారిగా నివేదికలు సిద్ధం చేయాలని, మెగా టెక్స్టైల్ పార్కు చర్యలు చేపట్టాలని, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ పొందిన యువత వివిధ కంపెనీలలో ఉద్యోగంలో చేరారా లేదా వారు నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్టల్ లో ఉండే విద్యార్థులకు మంచి పౌష్టికమైన ఆహారం అందించాలని సంక్షేమ వసతి గృహాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ అధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, సెరికల్చర్ అధికారి పద్మావతమ్మ, వసతి గృహ సంక్షేమ అధికారులు శివరంగ ప్రసాద్, మోహన్ రావు, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, ఆర్డబ్ల్యూసీ అధికారి మల్లి కార్జున ప్ప, డిఎంహెచ్వో మంజుల వాణి, ఐ సి డి ఎస్ పి డి నాగమల్లేశ్వరి, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, ఏపీఐసీసీ నీ సహాని, ఏపీఎంఐపీ పిడి సుదర్శన్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ లో ఉద్యోగ అవకాశాలు

**పుట్టపర్తి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ(ఏపీ ఎస్ ఎస్ డి) సి,, నావిస్ హెచ్.ఆర్ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నామని జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి షేక్ అబ్దుల్ ఖయ్యూం ఒక ప్రకటనలోతెలిపారు. ఏఎన్ఎం, జిఎన్ఎమ్, బిఎస్సి నర్సింగ్ ,చదివిన విద్యార్థులు జపానీస్ భాష ఎన్ 5, ఎన్, ఎన్3 స్థాయిలలో నేర్పించి, వారికి జపాన్ దేశంలో నర్సులుగా ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు వారు తెలిపారు. జపాన్ దేశంలో ఉద్యోగం చేయడానికి ఆసక్తి కలిగి, 32 సంవత్సరాలు లోపు వయసు కలిగి ఉండాలని, శిక్షణ కాలం 6 నెలలని, శిక్షణ నావిస్ హెచ్ఐర్ బెంగళూరులో జరుగుతుందని, శిక్షణ ఫీజు 3,50,000 అని, పాక్షిక శిక్షణ రుసుం 50 వేలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 25,000 రూపాయిలు చెల్లిస్తుందని మిగిలిన 25,000 రూపాయిలు అభ్యర్థి చెల్లించాలని ,మిగిలిన 3,00,000 రూపాయలు మూడు విడతలుగా అభ్యర్థి చెల్లించాల్సిందిగా తెలియజేసారు.శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జపాన్ దేశం నందు ఉద్యోగ అవకాశం కల్పించటానికి కావాల్సిన సదుపాయాలను ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నావిస్ హెచ్.ఎర్ పర్యవేక్షిస్తుందని, ఉద్యోగం పొందిన అభ్యర్థి జీతం 1,10,000 నుండి 1.40,000 వరకు ఉంటుందనీ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తమ పేరుననమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కొరకు చైతన్య కుమార్ రాజు ను 9398643930, టోల్ ఫ్రీ నెంబర్ 99888 53335 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**ముదిగుబ్బ :** ముదిగుబ్బ మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం శ్రీ వడ్డెర్ల సంక్షేమ సంఘం ముదిగుబ్బ మండలఅధ్యక్షులు కేతనవెంకటపతి




ఆధ్వర్యంలో విద్యా సామాగ్రినిపంపిణీ చేశారు. విద్యార్థులకు పెన్నులు, పలకలు అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు కేతన వెంకటపతి మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికను అలవర్చుకోవాలని, తల్లిదండ్రుల పట్ల గౌరవంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గోగుల ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, సూరి ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు వెంకటనాయుడు, రామాంజినేయులు, నాగరాజు, అల్లిపీరా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఫోటోలు అందించని స్టూడియో యజమానికి

## వినియోగదారుల న్యాయస్థానం జరిమానా

**అనంతపురం :** వివాహానికి ఫోటోలు వీడియో తీసి అందించని ఫోటో స్టూడియో యజమాని తీసుకున్న మొత్తం వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తూ 50 వేల రూపాయలు పరిహారం చెల్లించాలని అనంతపురం జిల్లా వినియోగదారుల న్యాయస్థానం అధ్యక్షులు ఎం. శ్రీలత శుక్రవారం తీర్పు చెప్పారు. వినియోగదారుని ఫిర్యాదు మేర పూర్వపరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం నగరానికి చెందిన శ్రీనివాస కుమార్ తన కుమారుడి వివాహానికోసం ఫోటోలు వీడియోలు తీయడానికి ప్రతివాది కే జయచంద్ర కు చెందిన స్టూడియో తో గత సంవత్సరం 85 వేల రూపాయలకు అప్పగించాడు. మొత్తం 75 వేల రూపాయలు చెల్లించాడు. ఫోటోలు వీడియో ఇవ్వగానే మిగిలిన 10 వేల రూపాయలు చెల్లించటానికి అంగీకరించాడు. నెలలు గడుస్తున్నా ఫోటోలు ఇవ్వకపోవడంతో ఫోటోగ్రాఫర్ ను నిలదీశాడు. ఫోటోలు వీడియో ఇవ్వటం వీలుపడటం లేదని కావాలంటే మొత్తం డబ్బు తిరిగి ఇస్తానని పేర్కొని కూడా ఆ మొత్తం తిరిగి ఇవ్వకపోవడంతో అర్జిదారుడు జిల్లా వినియోగదారుల కమిషన్ను ఆశ్రయించాడు. మొత్తం 75 వేల రూపాయలు 24% వడ్డీతో సహా చెల్లింపు చేయాలని మానసిక వేదనకు, సేవా లోపానికి వెరసి మరో లక్ష రూపాయలు, కోర్టు ఖర్చులకోసం 20 వేల రూపాయలతో సహా చెల్లించాలని అర్జీ దాఖలు చేసుకున్నాడు. నోటీసులు అందుకున్న సదరు ఫోటో స్టూడియో యజమాని గైర్హాజరు అయ్యారు. ఫిర్యాదుదారుని అర్జీలో పొందుపరిచిన అంశాలను పరిగణించి 75 వేల రూపాయలు తొమ్మిది శాతం వడ్డీతో చెల్లించాలని 50000 రూపాయలు మానసిక వేదనకు సేవలోపానికి పరిహారంగాను, ఖర్చులకు గాను ఐదువేల రూపాయలు 45 రోజుల్లోగా చెల్లించాలని జిల్లా వినియోగదారుల న్యాయ స్థానం అధ్యక్షులు ఎం శ్రీలత, సభ్యులు డి. గ్రేస్ మేరి , బి గోపీనాథ్ ల ధర్మాసనం తీర్పు వెలువరించింది.

పోషణ్ అభియాన్ గోడపత్రికను...

## విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**పుట్టపర్తి :** జాతీయ పోషక ఆహార మాసోత్సవాల్లో భాగంగా. ప్రతి ఒక్కరికీ పోషక ఆహారం అందించాలన్నది ఈ కార్యక్రమం ఉద్దేశమని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మీకోసం సమావేశ మందిరంలో ఐ సి సిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో 7 వ రాష్ట్రీయ పోషణ్




మహే పోష కాహార మాసోత్సవాల్లో (1.30 వరకు, సెప్టెంబర్-2024 గోడపత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి నాగమల్లేశ్వరి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజాతీయ పోషక ఆహార మాసోత్సవాల్ విద్యార్థులు పోషక ఆహార పదార్థాలపై... ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారుదేశం బలంగా ఉండడంతో పాటు... దేశ ప్రజల మనస్సు, శరీరం దృఢంగా ఉంటేనే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యం అవుతుందన్నారు.

# చాగల్లు రిజర్వాయర్ సమగ్ర పరిశీలన

**రిజర్వాయర్ లో పూర్తి నీటిని నింపగలిగేందుకు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అనంతపురం :** జిల్లాలోని పెద్దపప్పూరు మండలం పరిధిలో గల చాగల్లు రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. శుక్రవారం పెద్దపప్పూరు మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ మండలంలోని చాగల్లులో పెన్నా నదిపై నిర్మించిన చాగల్లు రిజర్వాయర్ ను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం ఎంత, ఇప్పుడు ఎంత నీరు నిల్వ చేస్తున్నాము, పూర్తి సామర్థ్యానికి తగ్గట్టు నీటి నిల్వకు ఉన్న సమస్యలు, ఇన్ఫ్ ఫ్లో ఎంతవుంది, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాగల్లు రిజర్వాయర్ లో పూర్తి సామర్థ్యానికి తగ్గట్టు ఎక్కువ నీటిని నింపగలిగేందుకు అవసరమైన చర్యలు



తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చాగల్లు రిజర్వాయర్ ను 1.5 టీఎంసీల నీటిని విలువచేసే సామర్థ్యంతో నిర్మించగా, ప్రస్తుతం 0.9 టిఎంసిలు మాత్రమే నిల్వ చేస్తుండగా, మిగిలిన 0.6 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు ఉన్న సమస్యలను పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలన చేసి ప్రభుత్వానికి తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వాయర్ లో ఏవైనా మరమ్మత్తులు అవసరమైతే వాటిని చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, ఇరిగేషన్ ఈఈ రమణారెడ్డి, తహసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె సాక్షి
శనివారం 07 సెప్టెంబర్, 2024

## పల్లె వెంకటకృష్ణకిషోర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీసత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తి :** శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి కుమారుడు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన సంద ర్భంగా



సామకోటి ఆదినారా యణ శు భాకాంక్షలు తెలిపా రు.. పుట్టపర్తి సత్యమ్మ దేవాల యం దగ్గర తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు.. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, అలాగే పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించే దిశగా మరింత ముందుకు వెళ్లాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటీ ఆదినారాయణ గ్రీన్ భారత్ పౌండేషన్ ఛైర్మెన్ డాక్టర్ శంకరనారాయణ ,సురేష్ నాయుడు,యువనాయకులు జనార్ధన్ ,వెంకటనాయుడు, నారాయణ, రామక్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలే ట్రాయ్ లక్ష్యం

### ట్రాయ్ కాగ్ సభ్యులు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు

**మంత్రాలయం :** టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యమని ట్రాయ్ కాగ్ సభ్యులు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు తెలిపారు. శుక్రవారం




స్థానిక శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో టెలికం వినియోగదారుల అవగాహన సదస్సు పిఎస్ఎస్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికామ్ నియంత్రణ ప్రాధికార సంస్థ ట్రాయ్ ప్రధాన బాధ్యతల్లో సెల్ వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం ఒకటి అన్నారు. మెరుగైన టెలికామ్ సేవలు అందించడం కోసం సెల్ కంపెనీలు అయిన జియో, ఎయిర్టెల్ , బిఎస్ఎన్ఎల్ , వోడాఫోన్ మొదలగు కంపెనీల సేవలపై నిబంధనలు , ఆదేశాలు , పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉత్తర్వులను జారీ చేస్తుందని పేర్కొన్నారు. టెలికామ్ రంగంలో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ద్వారా 110 కోట్ల మంది వినియోగదారులు మనదేశంలో మెరుగైన సేవలు ట్రాయ్ ద్వారా పొందుతున్నారన్నారు. వివిధ టెలికామ్ సేవలు మరియు కేబుల్ టీవీ సేవలు నాణ్యతా ప్రమాణాలను సమర్ధవంతంగా రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేయటానికి కేంద్ర ప్రభుత్వం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ అనే స్వతంత్ర నియంత్రణ సంస్థను రూపకల్పన చేసి అమలులోకి తెచ్చిందని చెప్పారు. అంతేకాక ట్రాయ్ నిబంధనల ప్రకారము, టారిఫ్ సిస్టం , వ్యాపార ప్రకటనల నిశిద్ధం , సేవల నాణ్యత ప్రమాణాలు , మొబైల్ నంబర్ పోర్టబుల్టి , సౌకర్యం విలువతో కూడిన సేవలు, రక్షణ , వినియోగదారుల హక్కులు మరియు మొబైల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ ఆవిర్భావ ఆశయం అన్నారు. ప్రస్తుత తారీఫ్ ఇతర కంపెనీల కంటే తక్కువగా బిఎస్ఎన్ఎల్ ఉండడమే కాక బిఎస్ఎన్ఎల్ లో కూడా 4 జీ సేవలు రావడం ద్వారా వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఎస్డీఓ శ్రీనివాసులు, జెటిఓ శంకర్ సిబ్బంది శివకుమార్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే నారాయణ కళాశాల కరస్పాండెంట్ సుబ్బరాయుడు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, సిబ్బంది తిమ్మయ్య, బాబు, మురుగేంద్ర, రమణమూర్తి, అభిలాష్ బసవరాజ్, వీరేష్, హనుమప్ప, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. 2) జియో నెట్ వర్క్ లేక వినియోగదారుల అవస్థలు ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో జియో కంపెనీ నెట్ వర్క్ వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. గత 6 నెలలగా నెట్ వర్క్ సమస్యతో ఇబ్బందులు పడుతూ ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయింది. గతంలో ఉన్న సెల్ టవర్ ను లీజు అగ్రిమెంట్ గడువు ముగిసిన నేపథ్యంలో సెల్ టవర్ ను తొలగించారు. మరోచోట రామచంద్ర నగర్ కాలనీలో ఉన్న ఎయిర్ టెల్ కు వేయడం వల్ల శ్రీ మఠం ఆవరణంలో కానీ పాత ఊరులో ఉన్న వినియోగదారులకు నెట్ వర్క్ అందక అవస్థలు పడుతున్నారు. కొందరు ఇతర కంపెనీలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా ట్యాయ్ కాగ్ సభ్యులు తగిన చర్యలు చేపట్టాలని నెట్ వర్క్ సమస్యలు లేకుండా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

## వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కమిటీ సమావేశం

**కదిరి :** కదిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము లో శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన సమావేశం జరిగింది కదిరి పట్టణములో 07 -09 -



2024 తేదీన జరబోవు వినాయక చవితి పండుగ, నిమజ్జనంలో తీసుకొనవలసిన జాగ్రత్తలు గురించి వివిధ శాఖలు చేయవలసిన బాధ్యతలు గురుంచి ఈ సమావేశము నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి ప్రమాదములు జరగకుండ చూసుకోవాలని అందరికీ తెలియజేసారు. అలాగే ప్రతి వినాయక మంటపం దగ్గర అన్నీ శాఖల అధికారులు ఫోన్ నంబర్స్ పెట్టాలని అండ్ పోలీస్ ఫైర్ డిపార్ట్మెంట్ వారు తగిన అనుమతులని ఇవ్వవలెను అని తెలిపారు.. గణేష్ నిమజ్జనం రోజు అన్నీ శాఖల వారు ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమనవ్యయం తో ఉండాలని తెలిపారు..ఈ సమావేశంలోకదిరి డీఎస్పి తో పాటు ఎలక్ట్రిసిటీ డి.ఈ , రోడ్లు భవనాలు డి.ఈ, ఫైర్ డిపార్ట్మెంట్ , మెడికల్ డిపార్ట్మెంట్ , మున్సిపల్ కమిషనర్ కదిరి ఏపీఎస్ఆర్టీసీ కదిరి డిపో మేనేజర్ , నీటిపారుదల శాఖ కదిరి పట్టణ ఇన్స్పెక్టర్, డివిజనల్ పరిధి లోని అందరూ తహశీల్దార్లు, ఎం. పి. డి. ఓ. లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలను అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలి

### నిమజ్జనం కు భద్రతాపరంగా పటిష్ట చర్యలు తీసుకుంటాం..

### డీజేలు వంటివి ఏర్పాటు చేయకుండా మహిళలు చిన్నారులకు సాంస్కృత కార్యక్రమాలు పోటీలు నిర్వహించుకోండి...

### ఏర్పాట్లపై పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్ష.. కదిరిలో వినాయక ఏర్పాట్లు రూట్ మ్యాప్ ను పరిశీలించిన ఎస్పీ

**కదిరి :** వినాయక చవితి వేడుకలను అందరూ ఐకమత్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ సూచించారు. గురువారం కదిరి డిఎస్పి తో కలిసి ఎస్పీ కదిరిలో వినాయకుని ఏర్పాట్లు, నిమజ్జనం సమయంలో ఊరేగింపుగా వెళ్లే కాలనీలు, నిమజ్జన చేసే ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. మసీదుల వద్ద ముస్లిం మత పెద్దలతో పాటు హిందువులతో కూడా మాట్లాడి వినాయక చవితి పండగను అందరూ ఐకమత్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.వినాయక ఏర్పాట్లు ఊరేగింపు నిమజ్జనం సమయంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు పై పోలీస్ అధికారులతో కలసి ఎటువంటి సంఘటనలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

**రూట్ మ్యాప్ను పరిశీలించిన ఎస్పీ...** వినాయక చవితి అనంతరం ఊరేగింపు నిమజ్జనం జరిగే ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. ఊరేగింపుగా వెళ్లే ప్రాంతాలు లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం అక్బర్ రియా మసీదు, అల్లంబాత్ మసీదు రైల్వే స్టేషన్ ,శివాలయం, తో పాటు, కదిరిలో ఏర్పాటు చేసే పెద్ద విగ్రహాల ప్రాంతాలైన సింహం కూడా ఎర్రకోట ప్రాంతాలు, నిమజ్జనం చేసే ప్రాంతమైన రామనారాయణ కుంట ప్రాంతాలను ఎస్పీ పరిశీలించి సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రత పరమైన అంశాలు ,ట్రాఫిక్ నిబంధనలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ



సందర్భంగా జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వినాయక చవితి వేడుకలు అందరూ బాగా జరుపుకోవాలని తెలిపారు.వినాయక విగ్రహాల ఎత్తు పరిమితికి మించి ఏర్పాటు చేయకూడదని, నిమజ్జనం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పండుగ సందర్భంగా డీజే లు వంటివి వాటివి అనుమతులు లేవని, ఈ వేడుకల రోజుల్లో మహిళలు చిన్నారులు, యువతకు సంస్కృతి కార్యక్రమాలు, క్విజ్, స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలు చేపట్టాలని, వాటి వల్ల ఐకమత్యం చాటుకోవడం జరుగుతుందన్నారు. వినాయకుని ఏర్పాట్లు దగ్గర కరెంటు సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, వినాయక నిరవకులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకొని నిబంధనల ప్రకారం అనుమతి పత్రాలు పొందాలన్నారు. వేడుక సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులు కలగజేయకుండా చూసుకోవాలన్నారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు ఘర్షణలకు తావు లేకుండా నిర్వహించు కోవడానికి పోలీసు వారికి సహకరించాలన్నారు. ఎక్కడా కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో ఎలా ఉంటే అలా వినాయకుని ఏర్పాట్లు, ఊరేగింపు, నిమజ్జనంలు టైం ప్రకారం నిర్వహించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు డిఎస్పీ శ్రీలత, సిఐ లు నారాయణరెడ్డి, నాగేంద్ర,మోహన్, ఎస్బి సిఐ , బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా ప్రజలందరికీ వినాయక శుభాకాంక్షలు తెలిపిన

## జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్



**శ్రీ సత్యసాయి జిల్లా :** జిల్లా ప్రజలందరికీ విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలనిఎస్పీ ఆకాంక్షించారు. నేడు జరుపుకోనున్న వినాయక చవితి ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి పోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో... అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా, ఆనందంగా నిర్వహించుకోవాలని, పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారుచేసిన గణపతిని ప్రతి ఒక్కరు పూజించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

**అమడగూరు :** అమడగూరు మండలంలోని కొట్టువారిపల్లి వద్ద ఎస్సై వెంకటనారాయణ వాహనాల తనిఖీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్



నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు తప్పక ధరించాలని పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో తరలించరాదని అతివేగం ప్రమాదకరమని మద్యం సేవించి వాహనాలలో నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని చెప్పారు ఈరోజు కొట్టువారిపల్లిలో ఎక్కువ మంది తో వస్తున్న ఆటోపై కేసు నమోదు చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ నారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు







### విజయవాడ వరద బాధితులకు శ్రీ సత్యసాయి జిల్లా తరుపున

## పాల ప్యాకెట్లు పంపిణీ

### జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ టీ. ఎస్. చేతన్

**పుట్టపర్తి :** విజయవాడ వరద బాధితులకు శ్రీ సత్య సాయి జిల్లా తరఫున 34,800 టెట్రా పాల ప్యాకెట్లు, ఒక్కొక్కటి అర్ధ లీటర్ సామర్థ్యంతో (మూడు నెలల కాల పరిమితి తో) ఫుడ్ కిట్ల కోసం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే జిల్లా వాసులందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు

## మట్టి గణపతిని పూజిద్దాం..

### వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి

### అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో మట్టి గణనాథులు పంపిణీ



**అనంతపురం :** మట్టితో తయారు చేసిన గణనాథులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఒలంపిక్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు అనంత చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని 50వ డివిజన్లో గల నీలిమా సర్కిల్ వద్ద వైసీపీ యువ నాయకులు, పార్టీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో 500 మట్టి గణనాథులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంత చంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి, నిమర్జనం చేయాలన్నారు. ప్లాస్టాఫారీస్తో తయారు చేసిన బొమ్మల వల్ల జల కాలుష్యం అవుతాయన్నారు. ఈ వినాయక చవితి రోజు ప్రజలందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రీన్ఆర్మీ అనిల్ కుమార్, నాయకులు నక్కల చంద్రగౌడ్, పురుషోత్తం, ప్రసాద్, వెంకటరమణ ప్రసాద్, మహేశ్, శాషు తదితరులు పాల్గొన్నారు.

# 74ఏళ్ల వయసులో చంద్రబాబు యువకుడిలా పని చేస్తున్నారు

### ప్రతిపక్షాలు వరదల్లో కూడా బురద రాజకీయాలు చేస్తున్నారు

### రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం... వరద బాధితులకు 40టన్నుల టమోటా సరఫరా

### టమోటా మండి ఓనర్స్, ట్రాన్స్ పోర్టు వారిని అభినందించిన సునీత

**అనంతపురం :** వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 74ఏళ్ల వయసులో కూడా నిత్య యువకుడిలా పని చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విజయవాడ ప్రాంత వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సాయంగా టమోటా మండి ఓనర్స్ అసోసియేషన్ వారు ముందుకొచ్చారు. అనంతపురం మార్కెట్ నుంచి 40టన్నుల టమోటాను ప్రత్యేక వాహనాల్లో పంపే ఏర్పాట్లు చేశారు. ఈ టమోటాను విజయవాడకు రవాణా చార్జీలు లేకుండా తీసుకెళ్లేందుకు లారీ ఓనర్స్ అసోషియేషన్ వారు ముందుకొచ్చారు. ఇవాళ ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా వాహనాలను విజయవాడకు పంపారు. సునీత జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ కనివినీ ఎరుగని రీతిలో విజయవాడ ప్రాంతంలో వరదలువచ్చి.. వేలాది కుటుంబాలు నిరాశ్రయుల య్యారన్నారు. బాధితుల్ని ఆదుకునేందుకు టమోటా మండి ఓనర్స్ ముందుకు రావడంపై ఆమె అభినందించారు. అలాగే రవాణా సౌకర్యం ఏర్పాటు చేసిన లారీ, ఐచర్ వాహణాల అసోసియేషన్ సభ్యుల్ని కూడా అభినందించారు. ఇంకా చాలా మంది వరద బాధితుల్ని ఆదుకునేందుకు ముందుకు రావా లన్నారు. వీరిని ఆదుకునేందుకు చంద్రబాబు గత ఐదు రోజులుగా అక్కడే



ఉన్నారన్నారు. రాత్రి, పగలు తేడా లేకుం డా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ.. బాధితులను ఆదుకుంటున్నా రన్నారు. 74ఏళ్ళ వయసులో జేసీబీలు, ట్రాక్టర్లు ఎక్కి ఆ ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. ప్రభుత్వం ఇంత సాయం చేస్తుంటే.. ప్రతిపక్షాలు ఇలాంటి వరదల సమ యంలో కూడా బురద రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను వెనుక్కు తీసుకోవాలన్నారు. గతంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మీ ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయికి వెళ్లకుండా విమాణాల్లో పర్యటించిన విషయం మరువద్దని సూచించారు. ఇలాంటి కష్ట సమయంలో కూడా రాజకీయాలు మానకపోతే.. ప్రజలు క్షమించరని సునీత హితవు పలికారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు

# ఘన సన్మానం ఎమ్మెల్యే జజారే

**భద్రాద్రి కొత్తగూడెం** అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి పలు ప్రభుత్వ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులకు నిన్న డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతిని పురస్కరించుకుని టీచర్స్ డే సందర్భంగా విద్యా బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు అందుకున్న వారందరికీ ఈరోజు గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో



స్థానిక ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణలి దంపతుల చేతుల మీదుగా ఘన సన్మానం చేసి జ్ఞాపికలను అందించటం జరిగింది. వారితో పాటుగా నియోజకవర్గంలోని ఐదు మండలాల విద్యాధికారులను కూడా ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగానికి వైద్య రంగానికి ప్రథమ ప్రాముఖ్యతనిస్తానని నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలలను ఈ ఐదు సంవత్సరాల కాలంలో అన్ని సౌకర్యాలు కల్పించి ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత తనదని దీనికి ఉపాధ్యాయుల సహకారం చాలా అవసరం అని నేను తప్పకుండా అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే నియోజకవర్గంలో పనిచేసే ఉపాధ్యాయులంతా అంకితభావంతో పనిచేసే మంచి ఫలితాలు సాధించి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు

# కరాటీలో పల్నాడు జిల్లా విద్యార్థిని విద్యార్థుల ప్రతిభ



**పల్నాడు :** ప్రకాశం జిల్లా, ఒంగోలు లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాలులో కరాటే ఇంటరేట్ ఛాంపియన్షిప్ జరిగినది. ఈ టోర్నమెంటులో పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన షీకోకాయ్ షిటోరియో" కరాటే స్కూలు విద్యార్థినీ, విద్యార్థులు 13 మంది విజయ ఢంకా మ్రోగించారు. ఒంగోలులో జరిగిన ఇంటర్స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ కటా విభాగంలో పాల్గొని గెలిచిన విద్యార్థినీ, విద్యార్థుల వివరములు.

**వ్యక్తిగత బాలికల కటా విభాగం:** టి. నిఖిత వయస్సు 13సం॥లు గోల్డ్ బి. అక్షయ రెడ్డి వయస్సు 10 సం॥లు గోల్డ్ ఎస్. శరణ్య వయస్సు 13 సం॥లు సిల్వర్ యన్.ఎస్. జాహ్నవి వయస్సు 8 సం॥లు సిల్వర్ పి.పూజిత వయస్సు 9 సం?లు సిల్వర్ వ్యక్తిగత బాలుర కటా విభాగం డి.యం.ఎస్.రామబ్రహ్మాచారి వయస్సు 15సం ॥లు గోల్డ్ యం.బి. బాలాజీ వయస్సు 11 సం?లు గోల్డ్ ఎల్. గేష్ణ వయస్సు 10 సం॥లు గోల్డ్ యల్. కిరీట్ వయస్సు 11 సం॥లు కె.తేజప్రకాష్ వయస్సు 11 సం?లు గోల్డ్ బి. సత్యన్నారాయణ వయస్సు 10 సం॥లు గోల్డ్ టి.యన్.నితీష్నాయుడు వయస్సు 9 సం?లు సిల్వర్ యస్.యం.యస్. దినేష్ వయస్సు 8 సం॥లు సిల్వర్ ఇంతటి ఘనవిజయం సాధించిన సత్తెనల్లికి చెందిన కరాటే స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, షిహాన్ అనుముల రాంబాబు మరియు అనుముల రామయ్యలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# వ్యాపార రంగం అభివృద్ధి జరగాలి

**ఫర్నిచర్ షాపును ప్రారంభించిన కర్నూలు ఉమ్మడి జిల్లాల**

**టెలికాం మాజీ అడ్వైజర్ మెంబర్ పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి.**

**బనగానపల్లె** దిన దినాన వ్యాపార రంగం మరింత అభివృద్ధి జరగాలని బనగానపల్లె పట్టణం వ్యాపారానికి కేంద్ర గా ఉండడంతోనే పెట్టుబడిదారులు ముందుకు రావడం జరుగుతుందని కర్నూలు ఉమ్మడి జిల్లాల టెలికం మాజీ అడ్వైజర్ మెంబర్, పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణంలోని నం



ద్యాల రోడ్డు నందు టంగుటూరు గ్రామానికి చెందిన మురళి సప్తగిరి ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి హాజరై ప్రారంభించారు. ముందుగా బీసీ రాజారెడ్డి అక్కడికి చేరుకోగానే పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సప్తగిరి ఎంటర్ప్రైజెస్ నూతన వ్యాపారాన్ని బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ పట్టణం ప్రశాంతంగా ఉండడంతో వ్యాపారానికి అనువైన ప్రాంతం గా భావించి పెట్టుబడిదారులు ముందుకు రావడం జరుగుతుందన్నారు. పాలకులు మంచివారైనప్పుడు వారిపై నమ్మకంతో పెట్టుబడిదారులు పెట్టుబడులు పెట్టి వ్యాపారం మరింత అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఈ మేరకు బనగానపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రోత్సాహం సహకారం మరువలేనిదని, అలాగే బీసీ రాజారెడ్డి ఆలోచనలతోనే తాము సప్తగిరి ఎంటర్ప్రైజెస్ ను ఏర్పాటు చేయడం జరిగిందని యాజమాన్యం తెలిపారు.

## ఎన్ఎండి ఫిరోజ్ గారి పుట్టినరోజు వేడుకలు

# విజయవంతమైనందుకు సన్మానం

**నంద్యాల** నంద్యాల స్థానిక టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని ఆధ్వర్యంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



గారి సమక్షంలో ఎన్ఎండి ఫిరోజ్ పిఏ అలీ , ఎన్ఎండి ఫరూక్ సోషల్ మీడియా పిఆర్ఓ ముద్దం నాగ నవీన్ , ఎన్ఎండి ఫిరోజ్ సార్ సోషల్ మీడియా పిఆర్ఓ ఫరూక్ లను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని మాట్లాడుతూ ఎన్ఎండి ఫిరోజ్ గారి పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్క వార్డు ప్రజలు గ్రామ ప్రజలు నిర్వహించిన ప్రతి ప్రోగ్రాంకు అటెండ్ అవ్వడానికి షెడ్యూల్ని తయారు చేస్తూ ఎవరి మనసు నొప్పించకుండా ప్రతి ఒక్కరి దగ్గరకి వెళ్లి వారి నిర్వహించిన బర్త్ డే ప్రోగ్రామ్ ను విజయవంతం చేసి ఉదయం 7 నుండి రాత్రి 11:30 వరకు షెడ్యూల్ తయారుచేసి దాని ప్రకారం ప్రతి ఒక్కరి ఫంక్షన్ అటెండ్ అవ్వడానికి మరియు అటెండ్ అయిన ఫంక్షన్ను ప్రజలందరూ తెలియడానికి సోషల్ మీడియాలో వీరు చేసిన కృషి చాలా అమోఘం అన్నారు . వీరి ద్వారా సరైన సమయపాలన పాటిస్తూ ఫిరోజ్ గారి పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేసినందుకు వీరిని ఘనంగా సన్మానించుకోవడం జరిగిందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో దీపక్ రెడ్డి , షాకీర్ , బ్యాంకు తిమ్మయ్య , శీను తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితుల సహాయార్థం

**వరద బాధితులకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం**

**ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కు విరాళం అందజేత...సంతోషాన్ని వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు నాయుడు**

**ఏపీయూడబ్ల్యూజేయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ఆధ్వర్యం**

**అమరావతి.** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్.. (APUWJ) తరపున 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం సాయంకాలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిపట్ల అభినందనలు తెలియజేస్తూ, వరద బాధిత ప్రాంతంలో ఇబ్బందులు పడ్డ జర్నలిస్టుల కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని కోరడం జరిగింది. సమాచార శాఖ ద్వారా ప్రత్యేకంగా బాధిత జర్నలిస్టు కుటుంబాలకు తక్షణం సహాయం అందించాలని కోరడం జరిగింది.



సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు. యూనియన్ తరపున ఆర్థిక సహాయం అందించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసిన సిఎం. యూని యన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ, కార్యవర్గ సభ్యులు చావా రవి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి నాగరాజు, యూనియన్ సభ్యులు మల్లి, రాజేంద్ర తదితరులు కలిసిన వారిలో ఉన్నారు...

## డీఎస్పీ వెంకటరామయ్య ను కలిసిన

# లోక్సత్తా పార్టీ నాయకులు



**పత్తికొండ :** పత్తికొండ లోక్సత్తా పార్టీ ఆధ్వర్యంలో పత్తికొండ డివిజన్ డి.ఎస్.పి వెంకట్రా మయ్య సారుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది పూలమాలలతో సిల్వర్ గణేషు పటం గిఫ్టుగా ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో లోక్సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనందాచారి తాలూకా అధ్యక్షులు పి జయ రాముడు తాలూకా పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పూలు విరాళం

**కార్యనిర్వహణాధికారివారి కార్యాలయం శ్రీశైల దేవస్థానం,**





**శ్రీశైలం.** ఈ రోజు (06.09. 2024) శ్రీ బి.సి. శివకుమార్, కర్నూలు వారు దేవస్థానమునకు 108 బంగారు పూలను విరాళంగా సమర్పించారు. ఈ బంగారు పూల మొత్తం బరువు 19 గ్రాములు. అమ్మవారి ఆలయప్రాంగణములోని ఆశీర్వచనమండపంలో దాతలు వీటిని సీనియర్. వేదపండితులు గంటి రాధకృష్ణ, పర్యవేక్షకులు కె. అయ్యన్న, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టరు కె. మల్లికార్జున, సంబంధిత గుమాస్తా ఎం. సావిత్రిలకు అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదు మరియు వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయబడ్డాయి.

# నందికొట్కూరులో మహిళ దారుణ హత్య



**నందికొట్కూరు.** నందికొట్కూరులోని మారుతీ నగర్కు చెందిన శాలు బీ (45) గురువారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురైంది. విషయం తెలుసుకున్న డీఎస్పీ రామాంజీ నాయక్, రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. 8 మంది అనుమానిత యువకులను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# చిన్నారులను అంగన్ వాడిల్లో చేర్చాలి

**బిజెపి మండల అధ్యక్షుడు రాగేనీ రామం జి యాదవ్ విజ్ఞప్తి**

**పుట్లూరు.** అనంతపురం జిల్లా వ్యాప్తంగా పుట్లూరు మండల గ్రామాలలో మూడు సంవత్సరాల్లోపు వయస్సు ఉన్న చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని పుట్లూరు బిజెపి మం డల అధ్యక్షుడు రాగేనీ రామం జి యాదవ్ విజ్ఞప్తి చేస్తున్నాడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూచనలు,సలహాలతో అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాట లతో, విద్యాబోధన ఉంటుంది, రుచికరమైన పౌష్టికాహారం అందిస్తారు, పిల్లలకు ఎత్తు,బరువుతో పాటు ఎదుగుదల గురించి తల్లితండ్రులకు అవగాహన వస్తుంది, అందుకే చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని పుట్లూరు బిజెపి మండల అధ్యక్షుడు రాగేనీ రామం జి యాదవ్ విజ్ఞప్తి చేస్తున్నాడు..



## 93 పరిశ్రమల యూనిట్లకు...

# 8.43 కోట్ల సబ్సిడీ మంజూరు

**పరిశ్రమల అభివృద్ధికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి**

**జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, :-** జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించే నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారు లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం



జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ శ్రీనివాస యాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో 93 పరిశ్రమల యూనిట్లకు 8.43 కోట్ల రూపాయల సబ్సిడీ మొత్తాన్ని మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు స్థాపించే ఎంటర్ప్రెనర్స్ కు సంబంధించి పెండింగులో వున్న 8 యూనిట్లను పరిశీలించి మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్, స్టాండ్ అప్ ఇండియా కింద నిర్దేశించిన 66 యూనిట్ల లక్ష్యం మేర యూనిట్ల నెలకొల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించి బ్యాంకులకు పంపిన 119 దరఖాస్తులలో 21 యూనిట్లు మంజూరు చేసినట్లు లీడ్ డిస్టిక్ మేనేజర్ జిల్లా కలెక్టర్ నివేదించగా అందరినీ సమన్వయం చేసుకొని నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎమ్ఎస్ఎమ్ఈ యూనిట్ల స్థాపన కొరకు స్వీకరించిన దరఖాస్తులను నిర్దేశిత గడువు లోపు పరిష్కరించే విధంగా బ్యాంక్ అధికారులకి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎగుమతులకు సంబంధించి సంస్థ లేకపోవడం వల్ల జిల్లా రెవెన్యూ అంతా కృష్ణపట్నం పోర్టుకు వెళుతుందని ఈ ప్రాంతంలో సంబంధిత సంస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీల కొరకు ప్రత్యేక ఎమ్ఎస్ఎమ్ఈ పార్కు ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. అర్బన్ డెవలప్మెంట్ చార్జెస్ (ల్యాండ్ కన్వర్షన్, రెవెన్యూ) లో ఎస్సీ, ఎస్టీ ఎంటర్ప్రెన్యూర్ లకు వంద శాతం రియంబర్స్మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ ఎంటర్ప్రెన్యూర్ లకు సంబంధించి నూతన పరిశ్రమల ఏర్పాటులో విద్యుత్ ఇన్స్టలేషన్ చార్జెస్ (ట్రాన్స్ఫార్మర్స్) భారంగా ఉన్నాయని వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో రుణాల మంజూరు కొరకు ప్రత్యేకమైన దినాన్ని కేటాయించవలసిందిగా కమిటీ సభ్యులు కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, భూగర్భ జల శాఖ డిడి రఘురాం, ఆర్టీవో శివారెడ్డి, డిపిఓ మంజులవాణి తదితర అధికారులు పాల్గొన్నారు

## తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్దదిగా ప్రసిద్ధిగాంచిన

# ఖైరతాబాద్ గణేశుడి విగ్రహం

**ఖైరతాబాద్.** తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద దిగా ప్రసిద్ధిగాంచిన ఖైరతాబాద్ గణేశుడి విగ్ర హా నిజరూపాన్ని నిర్వాహ కులు ఈరోజు చూపించా రు. విగ్రహానికి శిల్పి చిన్నస్వామి రాజేందర్ నేత్రాలంకరణ పూర్తిచేశా రు. 70 అడుగుల శ్రీసప్తముఖ మహాశక్తి గణపతిగా స్వామివారు భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈసారి అయోధ్య రాముడు కూడా గణపయ్య చెంత ఉండడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఫొటోలు, వీడియోలు తీస్తూ సందడి చేస్తున్నారు.



# బాధితులకు అండగా మేము సైతం

**జొన్నగిరిలో వరద బాధితులకు విరాళాలు సేకరణ**

**టిడిపి నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్, సర్పంచ్ ఓబులేష్, రైతు సంఘం ఉపాధ్యక్షులు బాలన్న, విద్యా కమిటీ చైర్మన్ రవి యాదవ్**

**తుగ్గలి.** భారీ వర్షాలకు ఇల్లు పంట పొలాలు నీటి మునిగి సర్వం కోల్పో యిన వరద బాధితులకు జొన్నగిరి టిడిపి నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్, సర్పంచ్ ఓబులేష్, టిడిపి తాలూకా రైతు సంఘం ఉపాధ్యక్షులు బాలన్న, విద్యా కమిటీ చైర్మన్ రవి యా దవ్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జొన్నగిరిలో విజయవాడలో వరదల్లో చిక్కుకొని ఆకలితో అలమటిస్తున్న బాధితులకు సహాయం చేయడం కోసం టిడిపి నాయకులు విరాళాలు ఇస్తూ గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి



ఒక్కరు బాధ్యత అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరదల్లో చిక్కుకున్న బాధితులను కాపాడుకోవడం కోసం తానే బాధ్యతల వద్దకు వెళ్లి పరామర్శించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం చాలా గొప్ప విషయమని 8 పదుల వయసులో నడుము లోతు నీళ్లలో వెళుతూ బాధితులకు కిట్లు అందిస్తున్నారు. ఆయన కు అండగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం ఎంతో సంతోషమని ఈ విరాళాలు అన్నిటిని పత్తికొండ ఎమ్మెల్యే కె శ్యాంబాబుకు అందిస్తామన్నారు.

APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# భారతదేశ ఆర్ధిక దిక్సూచి ఎల్ఐసి

### డాక్టర్ మాలకొండయ్య

**ఎమ్మిగనూరు : సెప్టెంబర్ 6 పల్లె సాక్షి** భారత దేశ ఆర్థిక దిక్సూచి ఎల్ఐసి నిలిచిందని ప్రజా వైద్యులు డాక్టర్ మాలకొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఎల్ఐసి వారోత్సవాలు



ముగింపు ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ మాలకొండయ్య, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పులి నాయక్ , అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్



సంతోష్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మహేష్ కుమార్, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి విజయకుమార్ డెవలప్మెంట్ ఆఫీసర్ మధుసూదన్ లియాఫీ బ్రాంచ్ నాయకులు ప్రభాకర్ రెడ్డి భారతదేశ ఆర్థిక దిక్సూచిగా ఎల్ఐసి ఎదిగిందని చెప్పడంలో ఎటువంటి సందేశం లేదని, 68 సంవత్సరాల క్రితం ప్రజల డబ్బు ప్రజల సంక్షేమం అనే నినాదం తో ఆవిష్కరించబడిందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎల్ఐసి ని మించిన ఆస్తులు లేవని, అలాగే ఎటువంటి అవినీతి లేని సంస్థని, దేశంలో ప్రజాప్రయోజనాల కోసం రహదారులు ప్రాజెక్టులు విద్యుదీకరణ తదితర ప్రజాసేవ కార్యక్రమాలకు అది తక్కువ వడ్డీకి రుణాలను ఇస్తుందని, ఆనాడు ప్రభుత్వం ఐదు కోట్ల పెట్టుబడి తో ఎల్ఐసి ప్రారంభిస్తే ప్రతి సంవత్సరం రూ,5000 వేల కోట్ల డివిడెండ్ అందిస్తుందన్నారు. చిన్నపిల్లల నుండిఎల్ఐసి వృద్ధుల వరకు ఎల్ఐసి పాలసీలు కలవమన్నారు. ఐడిబిఐ బ్యాంకు ను ఆదుకోవడంలో ఎల్ఐసి పాత్ర గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సిబ్బంది ప్రతాప్ ఇందిరా సుధాకర్ రావు మొయినుద్దీన్, రామకృష్ణ వెంకటేశ్వర్లు రఘునాథ్ గౌడ్ గోవర్ధన్ మురళి హంపయ్య రాము శంకర్ వినయ్ కుమార్ వెంకటేష్, ఏజెంట్ రంగస్వామి రమేష్ అబ్దుల్ గఫూర్ హరినాథ్ వీరేష్ దేవేంద్ర మూర్తి సూర్యకాంత్ రెడ్డి రమేష్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ వినాయక చవితి ప్రాముఖ్యత. ఔషధ ప్రాముఖ్యత ఆయుర్వేదం

### డాక్టర్ ఆర్ శ్రీనివాస్

**పల్నాడు :** గణపతి అనగా పృద్వి తత్వము ఈ పృథ్వి లో లభించిన ముఖ్యమైన ఔషధాలను సేకరించి మంత్రోచ్చారణతో గణపతి పూజించడం వలన మానవులకు మంచి ఆరోగ్యం మానసిక ఉల్లాసం కలుగుతాయి గణపతి పూజా కార్యక్రమంలో అతి ముఖ్యమైన ఘట్టం ఇది.. గణపతికి ఎంతో ప్రీతిపాత్రమైన 21 ద్రవ్యములు ఉత్తమమైన ఔషధ గుణాలు కలిగి ఉంటాయి వాటిని తాకడం వలన లేదా సేకరించడం వల్ల లేదా వాటికి యుక్తంగా వాడడం వల్ల మానవులకు కలిగే ఎన్నో రుగ్మతలు వ్యాధులు తగ్గడానికి అవకాశం ఉన్నది

1. మాచీ పత్రం (దవనం) వివిధ చర్మవ్యాధులు వాత సంబంధ రోగాలు తగ్గిస్తుంది ఉత్తేజం కలిగిస్తుంది 2. బృహతీ పత్రం( వాకుడు.) శ్వాస సంబంధ వ్యాధులు దగ్గు మలబద్ధకం లను నివారిస్తుంది మరియు సూతికా వ్యాధులలో ఉపయుక్తం. 3. బిల్వపత్రం( మారేడు) ఉదర సంబంధ వ్యాధులు అతిసారము గ్రహని గ్రహన్ని నివారిస్తుంది మరియు నీరును శుద్ధిచేస్తుంది 4. దూర్వా పత్రం( గరిక) రక్తసంబంధం వ్యాధులు రక్తం గడ్డ కట్టడానికి మరియు రక్తవృద్ధికి రక్తం శుద్ధి చేయడానికి ఉపకరిస్తుంది చర్మ వ్యాధులను పోగొడుతుంది కాలేయానికి హితము. 5. దత్తూర పత్రం.( ఉమ్మెత్త.) శ్వాస రోగాలు కీళ్ళ వ్యాధులను చర్మ సంబంధ వ్యాధులను వెంట్రుకలు రాలకుండా చేయడంలోనూ ఉదరసంబంధ వ్యాధులను బాగా పనిచేస్తుంది. 6. బదరీ పత్రం.( రేగు.) జీర్ణసంబంధ వ్యాధులు వ్రణాలు రక్ష రక్తశుద్ధికి వెంట్రుకలు వృద్ధి చెందడానికి సరిగా ఉండడానికి ఈ విధంగా ఉంటుంది. 7. అపామార్గ పత్రం.( ఉత్తరేణి.) విషాహారం జీర్ణకోశ వ్యాధులు జ్ఞానానికి అధిక ఆకలిని తగ్గిస్తుంది. 8. తులసీ పత్రం.( తులసి.) విచారము జీర్ణకోశ వ్యాధులు మరియు ఊబకాయము తగ్గించడం. అధిక ఆకలిని తగ్గిస్తుంది జ్ఞానాన్ని వృద్ధి చేస్తుంది. 9 చూత పత్రం.( మామిడి.) మధుమేహ వ్యాధిని తగ్గిస్తుంది సర్ప బంగ బం . విరిగిన కీళ్లకు ఉపయోగం పడుతుంది వాతావరణంలో ఉన్న విష ప్రభావాన్ని తగ్గిస్తుంది 10. కరవీర పత్రం. (గన్నేరు). చర్మ వ్యాధులు కుష్టు వ్యాధి లక్షణాలు వ్రణాలు తగ్గిస్తుంది వెంట్రుకలు రాలకుండా కాపాడుతుంది మరియు పేనులం తగ్గిస్తుంది. 11. విష్ణుక్రాంత పత్రం వాత సంబంధ వ్యాధులు మూర్ఛ వ్యాధిని తగ్గిస్తుంది జ్ఞాపక శక్తికి ఉపయోగిస్తుంది ఉపయోగపడుతుంది నరాలకు బలం చేకూరుతుంది. 12. దాడిమీ పత్రం. (దానిమ్మ.) ఉదర సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది రక్త వృద్ధి మరియు శుద్ధి చేస్తుంది అజీర్ణము మంట ఆ రుచి మొదలగు వికారాలను తగ్గిస్తుంది. 13. దేవదారు పత్రం( దేవదారు.) శ్వాస కాస మేధో వ్యాధులను తగ్గిస్తుంది చర్మ వ్యాధులు మందు దీర్ఘకాలిక పుండ్లను . తగ్గిస్తుంది. 14. మరువక పత్రం. మరువం. హృదయ సంబంధ వ్యాధులు చర్మ వ్యాధులు నందు కీళ్ళ వ్యాధులు ఉపయోగం ఉత్తేజాన్నిస్తుంది. 15. సింధూర పత్రం (వావిలి..) వాత సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది విషాహార ద్రవ్యము కీళ్ళ వ్యాధులు శ్వాస సంబంధ వ్యాధులకు నందు ఉపయోగం. 16. జాజి పత్రం. చర్మ వ్యాధులు నోటికి సంబంధించిన వ్యాధులు ఉదర వ్యాధులు మొదలైన వ్యాధులను తగ్గిస్తుంది ఉత్తేజాన్నిస్తుంది. 17. గండకీ పత్రం. (దేవకాంచనం).. హృదయ సంబంధ వ్యాధులు హర్ష చర్మవ్యాధులు రక్తాన్ని శుద్ధి చేయడంలో ఉపయోగపడుతుంది. 18. షమీ పత్రము. (జమ్మి.) వాతావరణ శుద్ధికి ఉపయోగం శ్వాస సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది. 19. అశ్వత్థ పత్రం.( రావి.) బెరడు రక్తం ప్రవహించే వ్యాధులలో ఉపయోగపడుతుంది సంతాన కరము వాతావరణాన్ని నీటిని శుద్ధి చేస్తుంది..

## బాధితులకు అండగా మేము సైతం జొన్నగిరిలో

# వరద బాధితులకు విరాళాల సేకరణ

**తుగ్గలి సెప్టెంబరు 6( టుడే పల్లె సాక్షి)** మండలం పరిధిలోని జొన్నగిరి గ్రామంలో వరద బాధితులకు విరాళాలు సేకరణను శుక్రవారం టిడిపి నాయకులు ప్రారంభించారు. ఇటీవల విజయవాడ నగరంలో భారీ వర్షాలకు ఇల్లు, పంట పొలాలు, నీటి మునిగి సర్వం కోల్పోయిన వరద బాధితుల ఆదుకునేందుకు జొన్నగిరి టిడిపి నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్, సర్పంచ్ ఓబులేష్, టిడిపి తాలూకా రైతు సంఘం ఉపాధ్యక్షులు బాలన్న, విద్యా కమిటీ చైర్మన్ రవి యాదవ్ స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు విరాళాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకుడు మిద్దె వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ విజయవాడలో వరదల్లో చిక్కుకొని ఆకలితో అలమటిస్తున్న బాధితులకు సహాయం చేయడం కోసం టిడిపి నాయకులు విరాళాలు ఇస్తూ గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి విరాళాలు సేకరిస్తున్నామన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరదల్లో చిక్కుకున్న బాధితులను కాపాడుకోవడం కోసం తానే బాధ్యతల వద్దకు వెళ్లి పరామర్శించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం చాలా గొప్ప విషయమని 8 పదుల వయసులో నడుము లోతు నీళ్లలో వెళుతూ బాధితులకు కిట్లు అందిస్తున్నారు. ఆయన కు అండగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం ఎంతో సంతోషమని ఈ విరాళాలు అన్నిటిని పత్తికొండ ఎమ్మెల్యే కె శ్యాంబాబుకు అందిస్తామన్నారు.




# అసత్య ఆరోపణలు కాదు.?

### నిజాలు...మేము మాట్లాడిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాం..

### మీరు మాపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నారా.?

**కౌతాళం సెప్టెంబర్ 6 పల్లె సాక్షి న్యూస్** అసత్య ఆరోపణలు కాదు నిజాలు మేము మాట్లాడిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాము. మీరు మాపై చేసిన ఆరోపణలకి కట్టుబడి




ఉన్నారా అని మంత్రాలయం నియోజకవర్గ జనసేన నాయకులు అనుమేష్, రామాంజినేయులు, గణేష్, యేసేబు, రాంబాబు, మమ్మద్, రాజు, సత్య, రమేష్, మారుతీ, లక్ష్మన్న, సాయిబాన్న, మారెప్ప, తదితరులు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రమైన కౌతాళం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యా లక్ష్మన్న మళ్ళీ అడుగుతా ఉన్నాం. కార్యకర్తలను నాయకులను గ్రూపులుగా విడదీస్తూ పార్టీ ఆదేశాలు లేకుండా మండల అధ్యక్షులను, కన్వీనర్ లను నిర్మించింది మీరు కాదా 2019 కి ముందు మీరు ఎవరు 2019 ఎలక్షన్ క్యాంపియన్ విషయంలో కార్యకర్తలకు కనీసం భోజనాలు అయినా ఏర్పాటు చేసారా. జనసేన కార్యకర్తలు నాయకులు వైసిపి వాళ్ళకి అమ్ముడుపోయారని మీరు చెప్పలేదా. 2019 లో మీరు ఎవరికి కొమ్ము కాసారో పార్టీని ఎవరికి తాకట్టు పెట్టారో మీరు ఎవరెవరితో డబ్బులు తీసుకున్నారో ఆధారలతో సహా మా దగ్గర ఉన్నాయి దానికి కట్టుబడి ఉన్నాము. 2024 ఎలక్షన్ లో కూడా మీరు ఎవరికి మద్దతుగా ఉన్నారో తెలుసు. పార్టీ ఆదేశించిన 35 సభ్యత్వాలు చేశారా. నాలుగవ విడత క్రియశీలక సభ్యత్వలలో మేము 1303 సభ్యత్వలు చేసాము. మీరు ఎన్ని చేసారో చెప్పండి. ఒక జనసేన కార్యకర్త ఇల్లు ఓపెనింగ్ కోసం పిలిస్తే మీకు మంచి గౌరవాన్ని ఇస్తే మీరు వెయ్యి రూపాయలు డీజిల్ కి తీసుకెళ్ళారా లేదా. జనసేన లోకి వచ్చి నేను నాశనం అయ్యాను అన్నారా లేదా. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలలో జనసేన కార్యకర్తలు ఎంత మంది ఉన్నారో చెప్పండి. మీరు చేసిన ఆరోపణల మీద మేము లీగల్ గా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాము అలాగే పార్టీ అధిష్టానానికి మేము ఆల్రెడీ తెలియజేశాము. మీకు దమ్ముంటే మీరు తెలియజేయండి. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

## వెల్దుర్తి లో వరుస...

# దొంగతనాలు

**వెల్దుర్తి సెప్టెంబర్ 6( పల్లె సాక్షి )** వెల్దుర్తిలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు తెలుపుతున్నారు..గత రాత్రిపాత బస్టాండ్ సమీపాన కర్నూల్ రోడ్ లో నాలుగు దుకాణాల్లో తాళాలు పాలుగొట్టి కొద్దిపాటి నగదు సామాగ్రిని దొంగలించారని బాధితులు తెలిపారు.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు దుండగులను గుర్తించడానికి పోలీసులు యత్నిస్తున్నారు..

## వర్షాలు కారణంగా పాడైపోయిన

# రోడ్లను వేయించాలి

### మండల సమస్యలపై గాలికి వదిలేసిన ఎంపీడీవో

### కార్యాలయము,పంచాయతీ కార్యదర్శులు : సిపిఐ పార్టీ డిమాండ్

**పెద్దకడుబూరు, సెప్టెంబర్,06,టుడే పల్లెసాక్షి** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలో అయా గ్రామాల్లో వర్షం కారణంగా రోడ్లు పూర్తిగా గలీజ్ మయంగా మారినాయి. అలాగే పాడైపోయిన డ్రైనేజీలు వెంటనే క్లీన్ చేయించాలని, ఈ విషయంలో మండల ఎంపీడీవో గారు పంచాయతీ కార్యదర్శులు అదే దారిన వెళ్లినా కూడా నిమ్మకు నీరెత్తినట్లు మాకేం పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు.. ఎన్నోసార్లు ప్రజలు విన్నవించుకున్నా కూడా తమ కుర్చీలకే పరిమితమై,ఏ పని కూడా మండలంలో చేయడం లేదని వారు ఆరోపించారు.. ఇకనైనా కుర్చీలకే పరిమితం కాకుండా గ్రామంలో మండలంలో ఏ ఏ సమస్యలు ఉన్న వాటిని సరిదిద్దాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపట్టి ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ తిక్కన్న హనుమంతు సుభాన్ రామాంజనేయులు రెక్కల గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు..




## సచివాలయాలు పరిశీలించిన

# ప్రత్యేక అధికారి-ఎల్.వరలక్ష్మి

**బెల్లంకొండ సెప్టెంబర్ 6,పల్లె సాక్షి,** మండలంలోని బెల్లంకొండ మాచయపాలెం సచివాలయాలను మండల ప్రత్యేక అధికారి డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎల్.వరలక్ష్మి



పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లా పరిపాలన అధికారి ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం స్పెషల్ ఆఫీసర్ డే కార్యక్రమాన్ని చేపట్టటం జరుగుతుందని అందులో భాగంగానే శుక్రవారం రెండు సచివాలయల్లో రికార్డులను పరిశీలించటం జరిగిందన్నారు. సచివాలయాల్లో రికార్డులు సక్రమంగానే ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. పారిశుధ్యం మెరుగుపై ప్రత్యేక దృష్టి సారించి సచివాలయాల పనితీరు మెరుగుపడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకట్ రెడ్డి సచివాలయాల కార్యదర్శులు వీఆర్వోలు సిబ్బంది ఉన్నారు.

# ఫ్రైడే డ్రైడే ద్వారా దోమలను నియంత్రించాలి

## జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం

**బద్వేలు సెప్టెంబర్ 6 పల్లె సాక్షి ప్రతినిధి** బి. కోడూరు మండల కేంద్రంలోని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని తంగేడుపల్లి, ప్రభలవీడు సచివాలయాల పరిధిలో సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో “ఫ్రై డే డ్రై డే “ కార్యక్రమం, , నిర్వహించారు దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు కూడా జ్వరము, పచ్చ జ్వరము రాకుండా ఉండాలంటే, ముందు దోమలను నిర్మూలించడానికి కృషి చేస్తేనే నియంత్రణ చేయగలమని ప్రతి కుటుంభం ప్రతి శుక్రవారం, ఫ్రై డే,పాటిస్తే,దోమలను, గ్రుడ్డు, లార్వా, ప్యూపా, దశలోనే చంపి వేయగలుగుతామని ప్రజలకు



తెలియచేసారు..ప్రతి వక్కరు దోమ తెరలు వాడుకోవాలని, దోమ కాటుకు గురి అయ్యి,వచ్చే జ్వరాలవల్ల, ఆర్ ఎం పీ డాక్టర్స్, మరియూ ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళ్లి లక్షలు,ఖర్చులు పెట్టుకోవద్దని, ప్రభుత్వ హాస్పిటల్స్ లో అన్ని రకాల పరీక్షలు, మరియూ మందులు ఉచితమని, ఉచితముగా అందించే సేవలను అందరూ ఉపయోగించుకోవాలని, పరిసరాలు, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి వక్కరు పాటించాలని సూచించారుఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం, హైమావతి, ఎం ఎల్ ఎచ్ పి రోహిణి, ఆశాలు రామలక్ష్మి, భాగ్యలక్ష్మి , గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారుజి

APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలే ట్రాయ్ లక్ష్యం

## ట్రాయ్ కాగ్ సభ్యులు బత్తుల సంజీవరాయుడు

**మంత్రాలయం సెప్టెంబర్ 6 టుడే పల్లె సాక్షి:-** టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యమని ట్రాయ్ కాగ్ సభ్యులు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో టెలికం వినియోగదారుల అవగాహన సదస్సు పిఎస్ఎస్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికామ్ నియంత్రణ ప్రాధికార సంస్థ ట్రాయ్ ప్రధాన బాధ్యతల్లో సెల్ వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం ఒకటి అన్నారు. మెరుగైన టెలికామ్ సేవలు అందించడం కోసం సెల్ కంపెనీలు అయిన జియో, ఎయిర్టెల్ , బిఎస్ఎన్ఎల్ , వోడాఫోన్ మొదలగు కంపెనీల సేవలపై నిబంధనలు , ఆదేశాలు , పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉత్తర్వులను జారీ చేస్తుందని పేర్కొన్నారు. టెలికామ్ రంగంలో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ద్వారా 110 కోట్ల మంది వినియోగదారులు మనదేశంలో మెరుగైన సేవలు ట్రాయ్ ద్వారా పొందుతున్నారన్నారు. వివిధ టెలికామ్ సేవలు మరియు కేబుల్ టీవీ సేవలు నాణ్యతా ప్రమాణాలను సమర్ధవంతంగా రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేయటానికి కేంద్ర ప్రభుత్వం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ అనే స్వతంత్ర నియంత్రణ సంస్థను రూపకల్పన చేసి అమలులోకి తెచ్చిందని చెప్పారు. అంతేకాక ట్రాయ్ నిబంధనల ప్రకారము, టారిఫ్ సిస్టం , వ్యాపార ప్రకటనల నిశిద్ధం , సేవల నాణ్యత ప్రమాణాలు , మొబైల్ నంబర్ పోర్టబుల్టి , సౌకర్యం విలువతో కూడిన సేవలు, రక్షణ , వినియోగదారుల హక్కులు మరియు మొబైల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ ఆవిర్భావ ఆశయం అన్నారు. ప్రస్తుత తారీఫ్ ఇతర కంపెనీల కంటే తక్కువగా బిఎస్ఎన్ఎల్ ఉండడమే కాక బిఎస్ఎన్ఎల్ లో కూడా 4 జీ సేవలు రావడం ద్వారా వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఎస్డీఓ శ్రీనివాసులు, జెటిఓ శంకర్ సిబ్బంది శివకుమార్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే నారాయణ కళాశాల కరస్పాండెంట్ సుబ్బరాయుడు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, సిబ్బంది తిమ్మయ్య, బాబు, మురుగేంద్ర, రమణమూర్తి, అభిలాష్ బసవరాజ్, వీరేష్, హనుమప్ప, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.








**జియో నెట్ వర్క్ లేక వినియోగదారుల అవస్థలు...** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో జియో కంపెనీ నెట్ వర్క్ వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. గత 6 నెలలగా నెట్ వర్క్ సమస్యతో ఇబ్బందులు పడుతూ ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయింది. గతంలో ఉన్న సెల్ టవర్ ను లీజు అగ్రిమెంట్ గడువు ముగిసిన నేపథ్యంలో సెల్ టవర్ ను తొలగించారు. మరోచోట రామచంద్ర నగర్ కాలనీలో ఉన్న ఎయిర్ టెల్ కు వేయడం వల్ల శ్రీ మఠం ఆవరణంలో కానీ పాత ఊరులో ఉన్న వినియోగదారులకు నెట్ వర్క్ అందక అవస్థలు పడుతున్నారు. కొందరు ఇతర కంపెనీలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా ట్యాయ్ కాగ్ సభ్యులు తగిన చర్యలు చేపట్టాలని నెట్ వర్క్ సమస్యలు లేకుండా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

# హెల్మెట్ వాడకం గురించి విద్యార్థులకు అవగాహన..

**బద్వేలు సెప్టెంబర్ 6 పల్లె సాక్షి ప్రతినిధి :** బద్వేలు పట్టణములోని ఎస్.బి.వి.ఆర్ డిగ్రీ,పీజీ కళాశాల ప్రాంగణంలో గురువారం గురుపుజోత్సవం ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేలు నియోజకవర్గ టీడీపీ యువనేత రితేష్ రెడ్డి,బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారి ఏ చంద్రమోహన్, ప్రన్సిపాల్ డా వెంకటసుబ్బా రెడ్డి, బద్వేలు తహసీల్దార్ ఉదయ్ భాస్కర్ హాజర య్యారు.ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ అధికారి మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసే సమయంలో తప్పకుండా హెల్మెట్ వాడకం వాటి యొక్క ప్రాధాన్యత గురించి ఏ చంద్రమోహన్, రితీష్ రెడ్డి సెంచరీ ప్లైవుడ్ సంస్థ అధికారులు దిలీప్ సిన్హా, రమేష్ కుమారులు సంయుక్తంగా తెలిపారు. నేడు ప్రతి ఒక్కరూ మనం వాడే మొబైల్ ఫోన్ కు ఇచ్చే ప్రాధాన్యత మనిషి జీవితానికి ఉపయోగపడే హెల్మెట్ కు ఇవ్వడం లేదని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ జీవితం కోసం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని చిరు దీపం చీకటిని తొలగించినట్లు విద్యా దీపం జీవిత గమ్యానికి చక్కని దారి చూపుతోందనన్నారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ అర్బన్ రూరల్ సి ఐ లు రాజగోపాల్ యాదవ్, నాగభూషణ్ యాదవ్, కళాశాల అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 15లోగా ఈ క్రాప్ నమోదు చేయాలి

### బద్వేలు వ్యవసాయ సహాయ సంచాలకులు..

**బద్వేలు సెప్టెంబర్ 6 పల్లె సాక్షి ప్రతినిధి** బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మండలం వన%శీ%పుల, వీరబల్లి, తిప్పన పల్లి రైతు సేవా కేంద్రం లను బద్వేల్



వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం నాగరాజ, బద్వేలు మండల వ్యవసాయాధికారి కే.చంద్ర మోహన్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసారు.పలు దస్త్రాలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ పంట డిజిటల్ క్రాప్ బుకింగ్, విఆర్వో, వీఏఏ అతేంటికేషన్, ఫార్మర్ ఈ కేవైసీ,డ్రిప్ రిజిస్ట్రేషన్, పీఎంకిసాన్ సంబంధిత విషయాలపై సమీక్ష నిర్వహించారు.ఈ పంట నమోదు ప్రక్రియను 15వ తేదీ లోగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.వణంపుల గ్రామములో సాగులో ఉన్న 4 ఎకరాల అందు కొర్ర పంట సాగు చేసిన మన్యం సుబ్బారెడ్డి తో చిరు ధాన్యాల సాగు ప్రాధాన్యత గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కిచెన్ గార్డెన్స్ వేయించాలి అని ఐసీ ఆర్ పి శ్రీమతి నీలావతి కి సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు, రైతులకు అందుబాటులో ఉండే అన్ని రకాల ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు అందించాలని, పొలంబడిని సక్రమంగా నిర్వ హించాలని సూచించారు.

## నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 6 పల్లె సాక్షి :** నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు, అనాదధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డి శుక్రవారం వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలం దరికి విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. రేపు జరుపుకోనున్న వినాయక చవితి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి, విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.

## పాఠశాల చైర్మన్ చొరవతో బోరు ఏర్పాటు

**బెల్లంకొండ సెప్టెంబర్ 6,పల్లె సాక్షి,** మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కేజీబీవీ పాఠశాల లో గురువారం నూతన బోరు వేశారు.పాఠశాల విద్య



కమిటీ చైర్మన్ ముప్వ కొండ రమాదేవి ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయగా ప్రధాన అంశంగా నీటి సమస్యను లేవనెత్తారు.పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులు ఉండగా విద్యుత్తు ఉన్న సమయంలోనే విద్యార్థులకు నీళ్లు అందుతున్నాయని విద్యుత్ లేని సమయంలో నీళ్ల కోసం విద్యార్థుల అవస్థలు వర్ణనీతంమన్నారు. స్పందించిన విద్యా కమిటీ చైర్మన్ గురువారం నూతన బోరును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ముప్వ కొండ రమాదేవి మాట్లాడుతూ మండల స్థాయి అధికారులకు సంప్రదించి బోర్ లో చేయి పంపు అమర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉమాదేవి గండేపల్లి వేణుబాబు పాశం అరుణ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న.. భాష్యం స్కూల్ విద్యార్థులు

### విద్యార్థులు తెచ్చిన నిత్యావసర సరుకులతో ప్రిన్సిపాల్, విద్యార్థులు

**ఎమ్మిగనూరు:-సెప్టెంబర్ 6 పల్లె సాక్షి** పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు రాయలసీమ జోన్ సీఈవో అనికుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మచాని



కవిత ఆధ్వర్యంలో శుక్రవారం వరదల్లో సర్వం కోల్పోయిన విజయవాడ వాసులకు అండగా నిలిచేందుకు తమ వంతుగా నిత్యావసర సరుకులను పంపించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ విజయవాడలో వరద వల్ల జనజీవనం అతాలకులతం అయిందని, చాల వరకు ప్రాణ నష్టం, భారీగా ఆస్తినష్టం జరిగిందని తెలిపారు. వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలు ఒక్క పూట భోజనం కోసం పరుగులు తీసే పరిస్థితి నెలకొందని చెప్పారు. మా స్కూల్ విద్యార్థులు వరద బాధితులకు తమ వంతుగా తెచ్చిన బియ్యం, బ్యాళ్లు, నూనెతో పాటు నిత్యవసర సరులను విజయవాడలోని నిరశ్రాయులకు పంపుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి తమ వంతుగా సాయం చేసి వరద బాధితులకు అండగా నిలిచి వారికి ధైర్యం నింపాల్సిన అవసరం మనందరిపై ఉందని పేర్కొన్నారు. నిత్యావసర సరుకులు తెచ్చిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం తరుపున అభినందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## బద్వేలులో వరద బాధితులకు విరాళాలు సేకరణ..

**బద్వేలు సెప్టెంబర్ 6 పల్లె సాక్షి ప్రతినిధి :** కడప జిల్లా బద్వేల్ పట్టణంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులు కేవీ సుభాష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వరద బాధితుల




సహాయార్థం విరాళా సేకరణకు శ్రీ సరస్వతి శిశు మందిర్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను భాగస్వాములుగా చేస్తూ వీధి వీధిన తిరుగుతూ విరాల సేకరణను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన విపత్తులో విజయవాడ ప్రజలు విలవిలలాడారని సర్వం కోల్పోయారని ప్రభుత్వము స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న దానికి స్పందిస్తూ మేము సైతం అనే నినాదంతో మా వంతు బాధ్యతగా మన ప్రాంతంలో వరద బాధితులకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని స్థానిక ప్రజల సహకారంతో వరద బాధితులకు మా వంతు బాసటగా నిలుస్తామనన్నారు.

### గోపురం ప్రారంభోత్సవ కార్యక్రమంలో

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,బద్వేలు ఇంచార్జ్ రితేష్ రెడ్డి





**బద్వేలు సెప్టెంబర్ 6 పల్లె సాక్షి ప్రతినిధి** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ రామాలయ మహారాజు గోపురాన్ని శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలసి బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ యువనేత రితేష్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాలివీడు మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రివర్యులతో పాటు బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి లను ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా,గజమాలతో ఘనంగా సన్మానించారు..

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**యాడికి, సెప్టెంబర్ 6 టుడే పల్లె సాక్షి,** మండల కేంద్రంలో ఉన్న వాగ్దేవి హై స్కూల్, విద్యాసంస్థ యందు ముందస్తుగా పిల్లల చేత పాఠశాల ఆవరణంలో మట్టితో చేసినటువంటి వినాయక విగ్రహాలతో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం వారు శుక్రవారం రోజున మట్టి వినాయకులకు ఘనంగా పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్. శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని పిల్లలకు సందేశాన్ని ఇచ్చారు కృత్రిమ రసాయనాలతో చేసిన విగ్రహాలను వాడడం వల్ల భూమికాలుష్యం, నీటి కాలుష్యం పెరిగిపోతాయని కాలుష్యం పెరిగిపోతే మనుషులకు మనుగడే ప్రశ్నార్ధకమవుతుందని ఆయన తెలిపారు అదే విధంగా మట్టితో చేసిన వినాయక విగ్రహాలు వాడడం వల్ల పర్యావరణానికి ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు ఈ కార్యక్రమంలో వాగ్దేవి హై స్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.






# పేదలకు అండగా నిలబడడమే నిజమైన పండుగ

## హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ

**వెల్దుర్తి సెప్టెంబర్6( పల్లె సాక్షి)** నిరుపేదలకు అండగా నిలబడమే నిజమైన పండుగని. అడంబరాలకు అనవసరమైన ఖర్చులు పెట్టడం దండగ అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు కోరారు.సేవా సంస్థ తరఫున సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్టు సంఘం అధ్యక్షులు అమీర్ బాషా కుమారులు అర్షద్ మరియు అర్హాన్ హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ నిరుపేదలను ఆదుకోండి అని ఇచ్చిన పిలుపుమేరకు తమ పుట్టినరోజులకు మరియు పండుగలకు వచ్చిన బహుమతులను నిరుపేద పిల్లలకు ఇచ్చివేశారు. కొత్త, కొత్త బట్టలను అర్షద్, అర్హాన్ నిరుపేదలకు పంచివేశారు. ఈ సందర్భంగా హరి సింహనాయుడు మాట్లాడుతూ అర్షద్, అర్హాన్ లుఎంతో స్ఫూర్తిదాయకమని, ఈ దేశంలో ఎంతోమంది నిరుపేద పిల్లలకు కనీసం నాలుగు జతల దుస్తులు కూడా లేవని వారి పట్ల వున్న వారు కొంతైనా కనికరం చూపాలని కోరారు.ఎంతోమంది 100 జతలు ఉన్న ఇంకా దుస్తులు కొంటూనే ఉన్నారని తమకు ఉపయోగపడనివి కూడా ఎవరితో పంచుకోకపోవడం దారుణమని ఆయన అన్నారు. అర్షద్ అర్హాన్ లు నిరుపేదలకు తమ బహుమతులు అన్ని కొత్త, కొత్త దుస్తులు నిరుపేద ప్రజలకు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని పిల్లలు తమకు ఉన్న దానిలో ఇతరులతో పంచుకోవడం అలవాటు చేసినప్పుడు వారి జీవితంలో మరింత ఉన్నతంగా ఎదుగుతారని ఆయన తెలిపారు. వీరినో ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ నిరుపేదలకు అండగా నిలబడాలని అదే నిజమైన పండుగని హరిసింహా నాయుడు తెలిపారు.



టుడే పల్లె సాక్షి APTEL 2022 / 16169
శనివారం 07 సెప్టెంబర్, 2024

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# రైతులను ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందంజ

**జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ( నార్మ్ ) వారి సహకారంతో ఎస్సీ రైతులకు తార్పాలియన్లు,వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ..**

**టిడిపి ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారి.. చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేస్తున్న దృశ్యం**







**పెద్దకడబూరు, ఆగస్టు 6,టుడే పల్లెసాక్షి** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హెచ్. మురవని గ్రామంలో ఏవో వరప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ( నార్మ్ ) వారి సహకారంతో ఎస్సీ రైతులకు తార్పాలియన్లు, వ్యవసాయ ఉపకరణాలను టిడిపి ఇన్చార్జ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ద్వారా ఎస్సీ సబ్ ప్లాన్ కింద వెనుకబడిన ప్రాంతాల ఎస్సీ రైతులకు తార్పాలియన్లు ,వ్యవసాయ ఉపకరణాలు అందించేందుకు కృషి చేసిన ఏవోకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలోనే హెచ్. మురవని గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 330 కుటుంబాల ఎస్సీ రైతులకు తార్పాలియన్లు, వ్యవసాయ ఉపకరణాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా బడుగు, బలహీన వర్గాల రైతులకు కూడా వ్యవసాయ ఉపకరణాలు అందించేందుకు ఏవో కృషి చేయాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు , అధికారులు ఇచ్చే సలహాలను పాటించి రైతన్నలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని రాబట్టుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సబ్ ప్లాన్ చైర్మన్ బాలకృష్ణన్, శాస్త్రవేత్త రమేష్ నాయక్, టెక్నికల్ సిబ్బంది విజయేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, లక్ష్మణ్ అహిరే, నాయకులు తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, నాయకులు హనుమంత రెడ్డి, మాలపల్లి లక్ష్మన్న, మల్లికార్జున ,ఏసోబు ,విజయ్ మురవని గ్రామ నాయకులు దుమ్మల శివ, శ్రీనివాసులు, లారీ రంగన్న, జయన్న, అంజినయ్య, సత్యన్న గౌడ్ ,జనార్ధన్, జయరాజు, యోహాన్, సురేష్, చిలుక నరసింహులు, రామకృష్ణ ,ఉసేని, నరసింహులు, వీరేష్, రామలింగడు, సొంటెన్న, మధు, దస్తగిరి, జంబులయ్య, చెన్నకేశవ గౌడ్, నరసయ్య ,రైతులు తదితరులు పాల్గొన్నారు..

## పర్యావరణ రక్షణ కోసం...
# మట్టి వినాయకులను పూజించండి





**వెల్దుర్తి సెప్టెంబర్6( పల్లె సాక్షి )** పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజించాలని,శ్రీ శారద విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ జల ప్రతాప్ అన్నారు, ఆయన మాట్లాడుతూవినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన వెల్దుర్తి లోని శ్రీ శారద విద్యానికేతన్ పాఠశాలలో మట్టి గణపతులను విద్యార్థులతో తయారు చేయించి. వాటి యొక్క ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతి లను పూజించాలన్నారు రసాయనాలతో చేసిన గణపతుల వల్ల వాతావరణ సమతుల్యత,నీటి కాలుష్యం ఏర్పడి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని చెప్పారు వీటి నిమజ్జనం వలన నీటిలో ఉండే జీవరాసులు మరణించి పర్యావరణం దెబ్బతింటుందని విద్యార్థులకు వివరించి చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## భాష్యం స్కూల్లో వినాయక చవితి...
# గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 6 పల్లె సాక్షి :** పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో రాయలసీమ జోన్ సీఈఓ అనిల్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్




మాచాని కవిత ఆదవర్యంలో శుక్రవారం ముందస్తు వినాయక చవితి వేడుకలు, గ్రాంట్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు మట్టితో తయారు చేసిన విగ్రహాలకు ప్రిన్సిపాల్ మాచాని కవిత పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణను కాపాడి కాలుష్యమును నివారించాలని పిల్లలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే కూర్చోపెట్టాలని తెలిపారు. అలాగే గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవం పురస్కరించుకొని వాళ్లకు ఆటల పోటీలు నిర్వహించారు . ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గౌరవించాలని చెప్పారు. తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలని విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టాల్సిన మొదటి బాధ్యత తల్లిదండ్రులదేనని, తెలియజేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన గ్రాంట్ పేరెంట్స్ కు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చాంప్స ఇంచార్జ్ అనురాధ, ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది కూడా 28గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పవా...

**సగిలేరు బ్రిడ్జిపై సోమశిల బ్యాక్ వాటర్ వచ్చే అవకాశం..**

**అట్లూరు సెప్టెంబరు 6 పల్లె సాక్షి ప్రతినిధి** కడప జిల్లా అట్లూరు మండలంలోని వేములూరు సమీపంలో ఉన్న సగిలేటి లోలెవల్ బ్రిడ్జిపై నీరు వచ్చే ప్రమాదం పొంచి






ఉంది. దీంతో బ్రిడ్జి పైన నీరు వచ్చి చేరితే మరలా కమలకూరు, మన్యంవారి పల్లె, మాడపూరు, కామసముద్రం, వేములూరు, ముత్తుకూరు గ్రామ పంచాయతీల పరిధిలోని దాదాపు 28 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెన్నా నది పరివాహక ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండంతో ఆ నీరంతా సోమశిల రిజర్వాయర్లో చేరి పలు మండలాలతో పాటు అట్లూరు మండలంలో సోమశిల బ్యాక్ వాటర్ పెరుగుతుంది. రిజర్వాయర్ లోకి 73టి ఎం సీలు నీరు చేరితే వేములూరు సమీపంలోని లో లెవెల్ బ్రిడ్జి పైన 2నుంచి3అడుగుల నీరు నిలిచి దాదాపు 28 గ్రామాల ప్రజలు ప్రతిరోజు ఆ బ్రిడ్జి ద్వారా ద్విచక్ర వాహనాలు, ఆటోలు పాల వాహనాలు ,పాఠశాల వాహనాలు, తదితర వాహనాలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని ఆయా గ్రామాల ప్రజలు అట్లూరు మండల కేంద్రానికి, కడప జిల్లా కేంద్రానికి వెళ్లాలన్న, అనారోగ్యానికి గురై మెరుగైన వైద్యానికి వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి వేములూరు వద్ద సగిలేటి బ్రిడ్జిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సుమారు 28 కోట్ల రూపాయల మంజూరు చేసి టెండర్ల వేసిన పనులు ప్రారంభించక పోవడంతో సమస్య అలాగే ఉండిపోయింది. ఇప్పటి ప్రభుత్వం అయినా స్పందించి సగిలేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషిచేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రసాయనిక ఎరువులు వద్దు...
# సేంద్రియ ఎరువులు ముద్దు

**సేంద్రియవ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు**

**సి.బెలగల్, సెప్టెంబర్ 06 పల్లె సాక్షి.** రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతాయని వినూత్న అగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెట్





డెవలప్ మెంట్ ఆఫీసర్ కె. కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఆయన శు క్రవారం సి.బెలగల్ మండలంలోని పోలకల్, మారం దొడ్డి గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రీయ ఎరువులు వాడడం వలన పెట్టుబడును తగ్గించుకోవచ్చని అలాగే అధిక దిగుబడులను సాధించవచ్చని భూమి సారవంతమై సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావలసిన వేద నిరోధక శక్తిని పెంచుతాయని తెలిపారు. అయితే పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల క్రమేనా భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గి మానవ, జంతు నివాళికి ముప్పు కలిగించి పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతాయని తెలిపారు. కావున రైతులు రసాయనిక ఎరువులు పై శ్రద్ధ చూపకుండా సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగుబడులను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు జి ఎం శ్రీనివాసరెడ్డి ,ఏ ఎస్ ఎం లింగన్న మరియు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు...

# మొక్కలు పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

**ఆర్టీసీ డిపోలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి**




**ఎమ్మిగనూర్ సెప్టెంబర్ 6 పల్లె సాక్షి** మానవళి మనుగడు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఆర్టీసీ డిపోలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు పెంపకంతోనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ అమర్నాథ్, టీపీఓ గోపాల కృష్ణ, టీడీపీ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా ఆర్థిక సహాయం

**ముగ్గురు అనాధ చిన్నారులకు రూ,8,లక్షలు ఆర్థిక సహాయం**

**మాకు ఆర్థిక సహాయం అందించిన వారికి ఎల్లప్పుడు మా కృతజ్ఞతలు.....**



**కౌతాళం పల్లె సాక్షి న్యూస్ సెప్టెంబర్ 6 :** హలహర్వి మండలం గుల్యం గ్రామం దూదేకుల కులానికి చెందిన కసింసాబ్, షేకమ్మ దంపతులు గత రెండు నెలల క్రితం స్వర్గస్తులయ్యారు. వీరికి ముగ్గురు సంతానం ఆసియ బీ సఫీయ ఆఫ్రిన్ తల్లిదండ్రులు మరణించడంతో ముగ్గురు పిల్లలు అనాధగా మారారు.. తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పిల్లలు వారి ఆర్థిక స్థితిని విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక సింధనూర్ దూదేకుల సంఘానికి చెందిన పలువురు పెద్ద మనసుతో అనాధలైన ముగ్గురు పిల్లలపై సుమారు రూ,8 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.. ఇందులో భాగంగా కర్నూల్ జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆధ్వర్యంలో మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం ఉప్పరహాళ్ళు, బదినెహాలు గ్రామానికి చెందిన దూదేకుల సంఘానికి చెందిన పలువురు 1,21,000 చెక్కు రూపం లో ఆర్థిక సాయం వారి కుటుంబనికి అందజేశారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల గౌరవ సలహాదారులు పి.సాయిబాబు మరియు పి. ఇమామ్ ఖాసీం, రాష్ట్ర ఉపాధ్యక్షులైన పి శిక్షావలి రిటైర్డ్ ఎమ్మార్వో, కర్నూలు జిల్లా దుదేకుల అధ్యక్షుడు మహబూబ్ బాషా, జిల్లా సెక్రెటరీ సిద్దయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మాబుసాబ్, మల్కన్నా ఖాదర్ బాషా,ఖాసీం షేకన్న తదితరులు పాల్గొన్నారు...

# తహశీల్దార్ ను కలిసిన టీడీపీ నాయకులు

**నందవరం సెప్టెంబర్ 6 టుడే పల్లెసాక్షి** నందవరం మండల నూతన తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన కె. శ్రీనివాసులులను నందవరం టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఖాసీం వలి



మర్యాద పూర్వకంగా కలిశారు. శు క్రవారం ఎమ్మెల్యే డా.బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింద న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు మీ ఉత్తమ సేవలను అందించాలని, రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ, అందుకు టీడీపీ నాయకులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జార్మియ, పేట సామేలు,వెంకట్రాముడు, సూరి పాల్గొన్నారు.

## బస్టాండ్ నుండి బస్సులు తిరిగేనా...
# శోభా నాగిరెడ్డి ఆశయం నెరవేరేనా..







**దొర్నిపాడు సెప్టెంబర్6టుడే పల్లె సాక్షి** ప్రయాణికుల సౌకర్యార్థం మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో 2003వ సంవత్సరంలో ఏ.పి.ఎస్,ఆర్టీసీ చైర్పర్సన్ గా పనిచేసిన స్వర్గీయ భూమా శోభ నాగిరెడ్డి ఏర్పాటుచేసిన బస్టాండ్ నుండి నిత్యం బస్సులు బయలుదేరి తిరిగేనాఆమె ఆశయం నెరవేరేనా అని ప్రజలు ప్రయాణికులు చర్చించుకుంటున్నారు దొర్నిపాడు గ్రామంలో ఆర్టీసీ బస్టాండు నిర్మాణం పూర్తి చేసి సుమారు 20 సంవత్సరాలు కావస్తుంది20 సంవత్సరాల కాలంలో కేవలం కొన్ని సంవత్సరాలు మాత్రమే అధికారులు బస్సులు బస్టాండ్ నుండి తిప్పగలిగారు బస్టాండ్ నిర్మాణం కొరకు నంద్యాల ఎంపీగా పనిచేసిన స్వర్గీయ భూమా నాగిరెడ్డి చైర్పర్సన్ గా పనిచేసిన శోభనాగిరెడ్డి లు దొర్నిపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ పి రామకృష్ణారెడ్డి తో స్థలాన్ని దానంగా ఇప్పించుకొని బస్టాండ్ ఏర్పాటు చేశారు బస్టాండ్ ఏర్పాటు అయినప్పటి నుండి కొన్ని సంవత్సరాలు మాత్రమే రాకపోకలు జరిపారు ప్రజా ప్రతినిధులు ఆర్టీసీ అధికారులకు చెప్పిన స్పందించలేదు 2019 నుండి ఎమ్మెల్యేగా పనిచేసిన గంగుల నాని దృష్టికి ప్రజలు ప్రయాణికులు తీసుకెళ్లిన ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వహించి బస్టాండ్ నుంచి బస్సులు తిప్పిన పాపాన పోలేదు కోవెలకుంట నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేసిన స్వర్గీయ చల్లా రామకృష్ణారెడ్డి ఏపీఎస్ ఆర్టీసీ చైర్పర్సన్ గా పనిచేసిన శమంతకమణి బస్టాండ్ ను ప్రారంభించారు బస్టాండ్ నుండి బస్సులు బయలుదేరి వెళ్లకపోవడంతో ప్రయాణికులు రోడ్ల మీద నిలబడి పడి కాపులు కావాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు బస్సులు స్టాండ్ లోకి వెళ్లకపోవడంతో స్టాండ్ శిథిలావస్థకు చేరుకొని మురికిమయంగా కంప పొదలతో దర్శనమిస్తుంది బస్టాండు ఇక్కడి ప్రజలకు వారి పనిముట్లు పెట్టుకోవడానికి నిలయంగా మారిందని చెప్పవచ్చు వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి బస్టాండ్ జలమయమైంది నీరు చేరి మురుగుమంగా మారింది బస్టాండ్ నుండి బస్సులు వెళ్లాలని ఏ నాయకుడు చెప్పిన ఆర్టీసీ అధికారులు పట్టించుకున్న పాపాలు పోలేదని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా ఎమ్మెల్యే అధికారులు స్పందించి ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్టాండ్ నుండి బస్సులరాక పోకలను జరిగేలా చూడాలని దొర్నిపాడు మండల ప్రజలు కోరుతున్నారు

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com